ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
20
మంగళవారం 2 జనవరి 2018



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షల వెల్లువ

3లో

- ఆసిఫాబాద్ రూరల్



కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దార్‌లు

ఎస్పీఎం కార్మికులకు.. మంచి రోజులు..



ఎస్పీఎంలోని చిప్పర్ హౌజ్

- ఎస్పీఎంలో నేటి నుంచి కార్మికుల శ్రమదానం
- అన్ని డిపార్టుమెంట్‌లను శుభ్రపరిచే కార్యక్రమం
- రాజకీయాలకతీతంగా పాల్గొననున్న కార్మికులు
- నూతన కర్మాగారాల పాలసీ పరిధిలోకి ఎస్పీఎం
- ఐఆర్‌పీకి ప్రభుత్వ సహాయం వివరాల అందజేత
- ఇక బడా పారిశ్రామికవేత్తల కోసం నిరీక్షణ
- అన్ని రాయితీలు వర్తించనున్న వైనం

ఎస్పీఎం కార్మికులకు త్వరలో మంచిరోజులు రానున్నాయి. మూడేళ్ల క్రితం మూతపడిన ఎస్పీఎం పునరుద్ధరణకు చర్యలు వేగవంతమయ్యాయి. మిల్లును నూతన పారిశ్రామిక విధానం పరిధిలోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. టేకోవర్ చేసే పారిశ్రామికవేత్తలకు అన్ని రాయితీలు వర్తింపజేస్తామని ఇదివరకే ప్రకటించింది. మరో పక్షం రోజుల్లో దేశంలోని బడా పారిశ్రామివేత్తలు మిల్లును పరిశీలించేందుకు రానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మంగళవారం నుంచి మిల్లులోని అన్ని డిపార్టుమెంట్లను స్వచ్ఛందంగా శుభ్రం చేసేందుకు కార్మికులు సిద్ధమవుతున్నారు. 6లో - కాగజ్‌నగర్



ఎస్పీఎం ప్రధాన ద్వారం

ఆత్రం వంశీయుల
పెర్సాపేన్ ఊరేగింపు

20లో - సిర్పూర్(యూ)



సిర్పూర్(యూ)లో పెర్సాపేన్‌కు పూజలు నిర్వహిస్తున్న ఆత్రం వంశీయులు

అంతర్రాష్ట్ర ముఠా
వరుస చోరీలు

- పక్కా ప్రణాళికతో తప్పించుకుంటున్న దుండగులు
- సీసీ ఫుటేజీల ఆధారంగా కేసును ఛేదిస్తున్న పోలీసులు

9లో

- కాగజ్‌నగర్

ప్రణాళికాబద్ధమైన
ఆలోచన, ఆచరణతో ఉత్తమ ఫలితాలు

- ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్

6లో



జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న జిల్లా ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్

ధీశాలి సావిత్రీబాయి

- పురుషాధిక్య సమాజంపై పోరుబావుటా
- మహిళా అక్షరాస్యత, సాధికారత కోసం కృషి
- దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలు
- రేపు 187వ జయంతి
- ఆమె చూపిన బాటలో సాగాలి : పలువురి మనోగతం


సావిత్రీబాయి పూలే

మంచిర్యాల అర్బన్, జనవరి 1 : అణగారినవర్గాల అక్షరాస్యత, అభ్యున్నతి కోసం పోరాడిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే. ఆయన చూపిన బాటలో మహిళా సాధికారత కోసం నడుంబిగించిన ధీశాలి సావిత్రీబాయి పూలే. దేశంలోనే మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన సావిత్రీబాయి బడుగు, బలహీనవర్గాలకు చెందిన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కంకణబద్ధులయ్యారు. ఈ క్రమంలో అప్పటి పురుషాదిక్య సమాజం నుంచి ముఖ్యంగా అగ్రవర్ణాల పెద్దల నుంచి అనేక అవమానాలు, ఛీత్కారాలు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ ఆ ధీరవనిత వెనుదిరిగి చూడలేదు. 18వ శతాబ్దంలో మహిళలను వంటింటి కుందేళ్లుగా భావించే రోజుల్లో వారిని అతి కష్టం మీద ఇంటి గడప దాటించి, బడిలో చేర్చి, అక్షరాలు దిద్దించారామె. ఈ నెల 3న సావిత్రీబాయి పూలే 187వ జయంతి. ఆమె 1848 లో మహారాష్ట్రలోని పూణె పరిధిలోని బుధవారుపేటలోని పాఠశాలలలో దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చేరారు.

అదే ఏడాది మే 15న పూణేలో మరో పాఠశాలను ఆమె స్వయంగా ప్రారంభించారు. ఆమె వెంట సుగుణాబాయి, ఫాతిమా షేక్ అనే ఉపాధ్యాయులు ఉండేవారు. మహిళలకు విద్యాబుద్ధులు నేర్పడమే గాక, సావిత్రీబాయి సతీసహగమనం, బాల్య వివాహాల్లాంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారు. భర్త చనిపోయిన స్త్రీలకు శిరోముండనం చేయించడాన్ని ఖండించారు.

దాడులకు వెరవకుండా..

సంప్రదాయం, సంస్కృతి పేరిట మహిళలను కట్టుబానిసలుగా చూసే పురుషాధిక్య, అగ్రవర్ణ సమాజం సావిత్రీబాయి సంస్కరణలను వ్యతిరేకించింది. ఈ క్రమంలో ఆమెపై పలువురు రకరకాల రూపాల్లో దాడులు చేశారు. సావిత్రీబాయి పూలే వీటికి వెరవలేదు. పూలే దంపతులకు పిల్లలు లేకపోవడంతో ఓ బ్రాహ్మణ వితంతువుకు చెందిన అనాథ బాలుడు యశ్వంత్‌ను దత్తత తీసుకొని చదివించి, డాక్టర్‌ను చేశారు. జ్యోతిరావు పూలే మరణానంతరం సావిత్రీబాయి, యశ్వంత్ కలిసి పూలే సత్యశోధక సమాజ్ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లారు. ప్లేగు వ్యాధితో బాధపడుతున్న వేలాది రోగులకు చికిత్స చేసిన సావిత్రిబాయి, అదే వ్యాధితో కన్నుమూశారు.

ఆమె బాటలో నడవాలి..

- మామిడిశెట్టి వసుంధర, మున్సిపల్ చైర్‌పర్సన్



మహిళల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయురాలు సావిత్రీబాయిపూలే. 18వ శతాబ్దంలో పురుషాధిక్య సమాజానికి వ్యతిరేకంగా మహిళల కోసం గళం విప్పిన ధీర వనిత. ఆమె నింపిన స్ఫూర్తితోనే మహిళల్లో అక్షరాస్యతకు బీజం పడింది. ఆమె చేసిన సేవలు అందరి మదిలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. సావిత్రీ బాయి చూపిన బాటలో మహిళలంతా ముందుకుసాగాలి.

మహిళల పాలిట ప్రత్యక్ష దైవ్యం

- రాచకొండ ఆశాలత, జడ్పీటీసీ సభ్యురాలు



సావిత్రీబాయిపూలే మహిళల పాలిట ప్రత్యక్ష దైవ ం. పురుషాధిక్య సమాజంలో మహిళల హక్కుల కోసం ఆమె తుదికంటా పోరాడారు. అత్యున్నత భారతీయ మహిళల్లో ఆమె స్థానం ప్రత్యేకమైనది. మహిళలంతా ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి.

గొప్ప సంఘసంస్కర్త

- అత్తి సరోజ, ఆర్గనైజర్, స్త్రీ, శిశుసంక్షేమ శాఖ



సావిత్రీబాయి గొప్ప సంఘసంస్కర్త. సతీసహగమనం, బాల్యవివాహాల్లాంటి సామాజిక దురాచారాలపై పోరాడారు. ముఖ్యంగా మహిళా అక్షరాస్యత కోసం ఎనలేని కృషి చేశారు. మహిళా లోకానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం.

కష్టే ఫలి

- ఆదర్శం ఈ మహిళా రైతు
- భర్త మరణాన్ని దిగమింగుకొని ముందుకు
- సంప్రదాయ పంటలకు తోడు కూరగాయల సాగు
- పిల్లలకు ఉన్నత చదువులు

> **జీవితాంతం తోడునీడగా ఉంటాడనుకున్న భర్త, అనారోగ్యంతో కన్నుమూశాడు. ఆ క్షణం ఆమెకు అంతా శూన్యంలా తోచింది. ఒకానొక దశలో ఆయన లేని బతుకు ఎందుకని భావించింది. తాను లేకపోతే ఇద్దరు పిల్లల భవిష్యతX ఏమవుతుందోననే భయం ఆమెను ఆపింది. వారి కోసం గుండెను రాయి చేసుకున్నది. భర్త నుంచి వచ్చిన ఐదెకరాల్లో వ్యవసాయం ప్రారంభించింది. మగరైతులకు దీటుగా పంటలు పండిస్తూ, పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నది.**
>
> - భైంసారూరల్, జనవరి 1


పంటను పరిశీలిస్తున్న ఉమ


కూరగాయలు అమ్ముతున్న ఉమ

నిర్మల్ జిల్లా భైంసా మండలం దేగాం గ్రామానికి చెందిన అయిండ్ల ఉమ భర్త అనంతX రెడ్డి 12 ఏళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. అప్పటికే ఆ దంపతులకు కొడుకు భూషణ్‌రెడ్డి, కూతురు శ్రుతి ఉన్నారు. ఇద్దరూ ఐదేళ్లలోపు పిల్లలే. భర్త మరణం ఆమెను ఎంతగానో కుంగదీసింది. ఒకానొక దశలో భర్త లేని బతుకు ఎందుకని భావించింది. అదే సమయంలో పిల్లల భవిష్యతX ను తలచుకొని, మానసిక స్థయిర్యాన్ని కూడగట్టుకుంది.

వ్యవసాయాన్ని నమ్ముకొని..

ఉమ, తన భర్త ద్వారా వచ్చిన ఐదెకరాల భూమిలో వ్యవసాయం చేసి, పిల్లలను పోషించాలనే నిర్ణయానికి వచ్చింది. నాగలి పట్టి దుక్కిదున్నింది. కేవలం సంప్రదాయ పంటలను మాత్రమే నమ్ముకోకుండా కూరగాయలు సాగుచేయడం ప్రారంభించింది. పగలు, రాత్రి అనే తేడాలేకుండా పొలానికి నీరు పెడుతూ, ఎరువులు చల్లుతూ, పురుగుమందు పిచికారీ చేస్తూ మగవారికి దీటుగా పంటలు పండించింది. కాస్త చేయి తిరగగానే పక్కనే మరో పదెకరాల భూమిని కౌలుకుతీసుకున్నది. ప్రస్తుతం ఆమె పత్తి, మిరపతోపాటు టమాటా, చిక్కుడు, వంకాయలాంటి కూరగాయలు, మక్కజొన్న సాగుచేస్తున్నది.

ఆమె చేను భైంసా - బాసర రహదారి పక్కనే ఉండడం కలసివచ్చింది. రోడ్డు పక్కనే చిన్న దుకాణం ఏర్పాటుచేసి, తాజా కూరగాయలను విక్రయిస్తున్నది. స్వీట్‌కార్న్‌ను తెంపి, అక్కడే ఉడికించి అమ్ముతున్నది. ప్రస్తుతం కొడుకు, కూతురును హైదరాబాద్‌లో ఉన్నత చదువులు చదివిస్తున్నది.

పిల్లల భవిష్యత్తే నడిపిస్తున్నది..

- ఉమ, మహిళా రైతు



నా భర్త చనిపోయినప్పుడు అంతా శూన్యంలా తోచింది. కానీ పిల్లల భవిష్యతX కోసం గుండె రాయి చేసుకున్నా. నాకు తెలిసింది వ్యవసాయం మాత్రమే. అందుకే మాకున్న ఐదెకరాల భూమిలో సాగు మొదలుపెట్టాను. కొన్నిసార్లు లాభం వచ్చింది. కొన్నిసార్లునష్టం వచ్చింది. కానీ కుంగిపోలేదు. సంప్రదాయ పంటలకు తోడు కూరగాయలు, మక్కజొన్నలు సాగుచేస్తున్నాను. తద్వారా ఆర్థికంగా కాస్త నిలదొక్కుకోగలిగాం. ప్రస్తుతం పిల్లల చదువుల కోసం ఏడాదికి రూ. 3 లక్షలకు పైగా ఖర్చవుతున్నది. మాలాంటి వారికి ఉద్యాన పంటల సాగుకోసం ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలె.

బిట్స్..

జాతీయ స్థాయి టెన్నీస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపిక

ఆసిఫాబాద్, జనవరి 1: కుమరం భీం ఆసిఫాబాద్ పట్టణంలోని సెయింట్ మేరీ పాఠశాల చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి టెన్నీస్‌బాల్ క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. గతనెల 22న బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో జరిగిన అండర్-14బాలబాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో మంచి ప్రతిభకనబర్చారు. జనవరి 3 నుంచి 6 వరకు బల్లారి లో జరిగే జాతీయస్థాయి టెన్నీస్‌బాల్ క్రికెట్ పోటీల్లో అండర్-14 బాలుర విభాగంలో మణికంఠ, డి.శ్రీరాం, బాలికల విభాగంలో కె.అనుష్క, ఆర్.మీనాక్షి, వి.ల హరిలు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మేర్లీన్ బోస్, ప్రిన్సిపాల్ బీనామేరీలు తెలిపారు. జాతీయస్థాయి క్రీడాపోటీలకు ఎంపికైన విద్యార్థులను టెన్నీస్ బాల్ క్రికెట్ అసోసియేటెడ్ రాష్ట్ర కార్యదర్శి పి.వేణుగోపాల్, పీడీ తిరుపతి, పీ ఈ టీ కిరణ్‌ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించాలి

» సీపీఎం జిల్లా కార్యదర్శి రాజన్న

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 1: జిల్లా కేంద్రంలో నూతనంగా రూ.9 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించాలని సీపీఎం పార్టీ జిల్లాకార్యదర్శి కూశన రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో సరిపడా సిబ్బందిలేక రోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. గైనకాలోజిస్టు లేకపోవడంతో ప్రసవం కోసం వచ్చే మహిళలను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారన్నారు. దీంతో మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ముంజం శ్రీనివాస్, కోట శ్రీనివాస్, అల్లూరి లోకేష్, దుర్గం దినకర్, నైతం రాజు, కార్తీక్ ఉన్నారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు



కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు స్వీట్ ఇస్తున్న ఆర్డీవోలు సురేష్, రమేష్‌బాబు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

» కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, ఇతర సంఘాల నాయకులు

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 1: జిల్లా కేంద్రంలో ఆదివారం నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ ఉద్యోగులు కలిసి నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. అలాగే ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్‌ను డీఎస్పీలు సత్యనారాయణ, సాంబయ్య, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలకు రెవెన్యూ అధికారులు, జిల్లా పోలీసులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛాలు అందజేశారు. అలాగే నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వెంకట్, ఇతర అధికారులు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు ఎమ్మెల్యే కోవ లక్ష్మిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో డీఆర్వో కదం సురేష్, ఆర్డీఓ రమేష్‌బాబు, డీఎస్పీలు సత్యానారాయణ, సాంబయ్య, ఏపీఆర్వో తిరుమల, డ్రైవర్స్ సంఘం అధ్యక్షుడు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కోవ లక్ష్మికి కేక్‌ను తినిపిస్తున్న చిన్నారి

ఘనంగా శౌర్య దివస్

వాంకిడి, జనవరి 1: మండలంలోని ఖమన, బెండార, ఇందాని, ఖిరిడి, వాంకిడి, తదితర గ్రామాల్లో శౌర్య దివస్(విజయ దినోత్సవాన్ని) బౌద్ధమహాసభ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హార్థిక, విలాస్, జైరాం, సంజీవ్, సందీప్, పాండుజీ పాల్గొన్నారు.





కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దారు, డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు

'నాట్యమయూరి'కి కలెక్టర్ ప్రశంసలు



ప్రజ్ఞను ప్రశంసిస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

ఆసిఫాబాద్‌రూరల్, జనవరి 1: జిల్లా కేంద్రానికి చెందిన నాట్య మయూరి ఆర్.ప్రజ్ఞను సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ప్రశంసించారు. డిసెంబర్ 30న హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నటరాజ పాద నృత్యార్చనోత్సవంలో ఉత్తమ ప్రతిభకనబరిచి 'నాట్యంఅవార్డ్' సొంతం చేసుకుంది. ఈ మేరకు ప్రజ్ఞను కలెక్టర్ సోమవారం అభినందించారు.

పనిచేయని సెంట్రల్ లైటింగ్

▸▸ అంధకారం అవుతున్న ప్రధాన చౌరస్తాలు ▸▸ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని స్థానికుల వినతి

కాగజ్‌నగర్, జనవరి 1 : రాత్రి వేళల్లో విద్యుత్ వెలుగులు నింపాలన్న సదుద్దేశ్యంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ నిర్వహణ లోపంతో కాగజ్‌నగర్‌లో ఎందుకు పనికిరాకుండా వృథాగా ఉంటుంది. అధికారులు ప్రత్యామ్నాయ మార్గం చేయించినప్పటికీ అవి కూడా వెలుగులు నింపటంలేదు. రెండ్రోజుల క్రితం భారీ చోరి జరుగటంతో ప్రధాన కూడళ్లు అంధకారంలో ఉండటంతో కొన్ని సీసీ కెమెరాలకు వాహనం చిక్కకుండా పోయిందని తేలింది. 2002లో కాగజ్‌నగర్ పట్టణంలో కోటి రూపాయలతో హైమాస్ట్, సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేశారు. మొదట్లో అవి బాగానే వెలుగులిచ్చినప్పటికీ నిర్వహణ లోపంతో ఒక్కొక్కటి పనిచేయకుండా పోవటంతో ఇప్పుడు పూర్తి స్థాయిలో పనిచేయకుండా వృథాగా దర్శనమిస్తోంది. ఫలితంగా పట్టణ వాసులు రాత్రి వేళల్లో వీధి దీపాలు లేక పోవటంతో నరకయాతన పడుతున్నారు. ప్రధానంగా ఎన్టీఆర్ చౌరస్తా నుంచి లారీ చౌరస్తా వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం పూర్తిగా పనిచేయటం లేదు. ప్రధాన రహదారికి వెళ్లే దారిలోనే లేకపోవటంతో రాత్రి వేళల్లో వాహనాల ద్వారా బయటికి వెళ్లాలంటే స్థానికులు ఇబ్బందిగా మారింది. రోడ్డుపై గుంతలు ఏర్పడంతో రాత్రివేళల్లో అవి అవి కనిపించక వాహనదారులు తరుచూ ప్రమాదాలకు గురువుతున్నారు. ఈ విషయంలో పలుమార్లు పట్టించుకోవాలని మున్సిపాల్టీ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ కూడా ఏ మాత్రం చర్యలు చేపట్టడం లేదు. ఇప్పటికైనా వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించి ప్రత్యామ్నాయంగా వెలుగులు నింపాలని పలువురు కోరుతున్నారు.



రాజీవ్ గాంధీ చౌరస్తాలో వృథాగా మారిన సెంట్రల్ లైటింగ్ సిస్టం

సంక్షిప్త సమాచారం



శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

సిర్పూర్(టి), జనవరి 1 : సిర్పూర్(టి) మండల కేంద్రానికి చెందిన పలువురు అయ్యప్ప స్వాములు సోమవారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు ఇరుముడిని ధరించారు. అనంతరం మండల కేంద్రంలో శోభయాత్రగా బయలుదేరి వెళ్లగా మహిళలకు మంగళహారతులతో స్వాగతం పలికారు.

బెజ్జూరులో....

బెజ్జూరు : బెజ్జూరు మండల కేంద్రంలోని రంగనాయక ఆలయ ప్రాంగణంలో సోమవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ కార్యక్రమాన్ని ఘనంగా జరిగింది. 41 రోజుల పాటు అయ్యప్ప మాల ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరుముడి కార్యక్రమం అనంతరం శబరిమలకు బయలుదేరి వెళ్లారు.



కాగజ్‌నగర్‌లో అయ్యప్ప స్వాములకు అన్నదానం

కాగజ్‌నగర్, జనవరి 1: కాగజ్‌నగర్ పట్టణంలోని రాంమందిర్ ఆల యంలో సోమవారం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇరుముడి కట్టుకునే కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కౌన్సిలర్ గిరిష్ కుమార్ ఆధ్వర్యంలో భక్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, అయ్యప్ప మాలదీక్ష తీసుకున్న స్వాములు పాల్గొన్నారు.



డాక్టర్ దంపతులకు ఘనంగా సన్మానం

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 1 : కాగజ్‌నగర్ పట్టణంలో ఓల్డు కాలనీలో ఆదివారం రాత్రి నిర్వహించిన భక్తి కార్యక్రమంలో బీజేపీ నాయకుడు డాక్టర్ శ్రీనివాస్ దంపతులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నిర్వహకులు పాల్గొన్నారు.

అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

కాగజ్‌నగర్, జనవరి 1 : కాగజ్‌నగర్ పట్టణంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు రాత్రి అట్టహాసంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా డీఎస్పీ పి.సాంబయ్య ఆధ్వర్యంలో టౌన్ ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు, ఎస్సైలు ప్రభాకర్‌రెడ్డి, మాజీద్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఉసికమల్ల కిరణ్‌కుమార్, వసీం పాల్గొన్నారు. తెలంగాణ దళిత సంఘం ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో తెలంగాణ దళిత సంఘం ప్రధాన కార్యదర్శి దినేష్, సహాయ కార్యదర్శులు కుంటాల నారాయణ, సురేందర్, బుచ్చిబాబు, సురేష్, శ్యాంరావు, శేఖర్, ఆశోక్, విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు, ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, మాజీద్

చింతమానెపల్లి : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

సిర్పూర్(టి) : మండలంలో సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం, వేంకటేశ్వరస్వామి, సాయిబాబా ఆలయంతో పాటు టోంకిని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బెజ్జూరు : బెజ్జూరు, పెంచికలపేట మండలాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. యువకులు కేరింతలు, నృత్యాలు చేస్తూ కేక్ కట్ చేశారు.

తండ్రి ఆశయ సాధన కోసమే రాజకీయాల్లోకి..

● డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు


మాట్లాడుతున్న పాల్వాయి హరీష్‌బాబు

దహెగాం, జనవరి 01: తండ్రి ఆశయ సాధన కోసమే రాజకీయాల్లోకి వచ్చినట్లు దివంగత పాల్వాయి పురుషోత్తమరావు తనయుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు స్పష్టం చేశారు. సోమవారం దహెగాం మండలంలో కార్యకర్తలు, నాయకులు, పాల్వాయి అభిమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తండ్రి ఆశయాలను నెరవేర్చడం కోసమే రాజకీయాల్లోకి ప్రవేశించినట్లు తెలిపారు. నియోజక వర్గంలో అవినీతి పెచ్చుమీరుతుందన్నారు. దహెగాం మండలంలో తమ తండ్రి పేరిట నిర్మించిన పాల్వాయి పురుషోత్తమరావు ప్రాజెక్టును పట్టించుకునే వారు లేక కాలువలు కూలిపోయి పంట పొలాలకు సాగు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగజ్‌నగర్ నుంచి దహెగాంకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు అసంపూర్తిగా వదిలి వేయడంతో ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. తన తండ్రి ఆశయ సాధన కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే పాల్వాయి రాజ్యలక్ష్మి, దహెగాం ఎంపీపీ చిలువేరు కల్పన, వైస్ ఎంపీపీ నేరేళ్ల శైజల, స్థానిక సర్పంచ్ చిలువేరు జయప్రద, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెప్యాల నర్సింగ్ రావు, నాయకులు చిలువేరు శ్యాంప్రసాద్, కొండ్ర ప్రభాకర్‌గౌడ్, చిలువేరు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా నామినేషన్లు


నామినేషన్ పత్రాలను అందజేస్తున్న టీఆర్ఎస్ అభ్యర్థి పసునూరి స్వప్న


నామినేషన్ పత్రాలను అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి దోబె స్వప్న

కౌటాల, జనవరి 1 : కౌటాల మండల కేంద్రంలోని ఎంపీటీసీ స్థానానికి జరగనున్న ఎన్నికలకు సోమవారం జోరుగా నామినేషన్లు దాఖలయ్యాయి. టీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి నామినేషన్లను దాఖలు చేశారు. టీఆర్ఎస్ తరపున పసునూరి స్వప్న రెండో నామినేషన్ దాఖలు చేయగా, కస్తూరి మధునక్క కూడా నామినేషన్ వేశారు. ఎమ్మెల్యే కోనప్ప ఇంటి వద్ద నుంచి భాజాభజంత్రీలు, డప్పు, డోలు, సన్నాయితో ఎంపీపీ డుబ్బుల వెంకన్న, జడ్పీటీసీ నానయ్య, ఆర్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ విశ్వనాథ్, ఐటీడీఏ పాలకవర్గ సభ్యుడు మాంతయ్య, నాయకుడు నక్క శంకర్, నహీం అహ్మద్, కట్టా ప్రసాద్, సర్పంచ్‌లు పత్రు, సత్యనారాయణ, రేణుక, దౌలత్, సురేష్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, ఆనంద్‌రావు, స్వప్న, నాయకులు బ్రహ్మయ్య, పారెపల్లి పోశం, పిట్టల సత్యనారాయణ, శ్రీధర్, శైలజ, తిరుపతి, బాపులతో కలిసి మండల కేంద్రానికి తరలి వెళ్లి నామినేషన్ వేశారు.

కాంగ్రెస్ నామినేషన్

కాంగ్రెస్ పార్టీ తరపున దోబె స్వప్న, ఎల్ముల్లే శంకర్‌బాయి, ఆదె అమృతలు నామినేషన్ వేయగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి భాజాభజంత్రీలతో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోసుల శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి, నాయకులు రావి శ్రీనివాస్, మైనార్టీ నాయకుడు షకీల్, రాచకొండ శ్రీవర్ధన్, భాస్కర్‌రాజు, నాహీర్ అలీ, యశ్వంత్, సంతోష్, హన్మంతు, నాగేందర్, ప్రేంసాగర్‌ల ఆధ్వర్యంలో అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

బీజేపీ అభ్యర్థి నామినేషన్

బీజేపీ పార్టీ అభ్యర్థిగా తాళ్లపల్లి మంజుల రెండు సెట్లు నామినేషన్ దాఖలు చేయగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు జేబీ పౌడెల్, కాగజ్‌నగర్ కన్వీనర్ కొంగ సత్యనారాయణ, డాక్టర్ శ్రీనివాస్, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు విశాల్, మున్సిపల్ కౌన్సిలర్ కిరణ్, బీజేపీ మండలాధ్యక్షుడు నారాయణ సర్కార్ ఆధ్వర్యంలో నామినేషన్ దాఖలు చేశారు.

టీడీపీ అభ్యర్థి నామినేషన్

టీడీపీ పార్టీ అభ్యర్థిగా గడ్డంగుల శారద నామినేషన్ దాఖలు చేశారు. ఆమె వెంట టీడీపీ జిల్లా అధ్యక్షుడు గుల్లపల్లి ఆనంద్, గులాభ్‌రావు, దేవేందర్, వెంకటేష్‌లలు ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా బండి రమాదేవి, కుంచాల సుజాతలు నామినేషన్లు దాఖలు చేశారు.

శ్రమదానంతో రోడ్లకు మరమ్మతులు

ఆసిఫాబాద్, జనవరి 1: ఆసిఫాబాద్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు చౌక్, రావులవాడ, గాంధీ చౌక్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై ఏర్పడిన గుంతలకు రావులవాడ కాలనీవాసులు సోమవారం శ్రమదానంతో మరమ్మతులు చేపట్టారు. కార్యక్రమంలో కాలనీవాసులు రావుల దిలీప్, చిలువేరు వెంకన్న, మురళి, టీఆర్ రమేశ్, రావుల శంకర్, ముక్త సురేష్, బాపుగౌడ్, కోట వెంకన్న, వల్లపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మరమ్మతులు చేస్తున్న కాలనీవాసులు

ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- కేక్ కట్ చేసి పంపిణీ చేసుకున్న యువకులు
- నృత్యాలతో సందడి చేసిన చిన్నారులు, మహిళలు

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లజామున వరకు డివిజన్‌లోని ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా మండలాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వాడ వాడల్లో పిల్లలు, పెద్దలు వయోభేధం లేకుండా ఉత్సాహంగా ఉల్లాసంగా వేడుకలు నిర్వహించారు. చర్చిల్లో క్రైస్తవులు ఆదివారం రాత్రి నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు ఆయా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అన్ని గ్రామాలలో ఇండ్ల ముందు మహిళలు, యువతులు నూతన సంవత్సరం ముగ్గులు వేశారు.



వాంకిడిలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

వాంకడి/కెరమెరి/రెబ్బెన/తిర్యాణి, జనవరి 1: వాంకిడి మండలంలో ఆదివారం అర్ధరాత్రి తరువాత యువకులు కేక్‌లు కట్‌చేసి టపాసులు పేల్చి నూతన సంవత్సర సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు కేక్‌కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. **కెరమెరి** మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో నూతన సంవత్సరం దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

రెబ్బెన మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. గోలేటి టౌన్ షిప్‌లో మహిళలు సైతం కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గోలేటి టౌన్ షిప్‌లోని ఆఫీసర్స్ క్లబ్‌లో జీఎం రవిశంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు అనురాధ, ఎస్ఓటు జీఎం శ్రీనివాస్, డీవైపీఎంలు సుదర్శణం, రామశాస్త్రీ, రాజేశ్వర్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు. **తిర్యాణి** మండల కేంద్రంలో యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకొకుండా ఎస్సై శ్రీనివాస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంపీపీ హనుమండ్ల లక్ష్మి, జడ్పీటీసీ వెడ్మ కమలలకు టీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజలు శుభకాంక్షలు తెలిపారు.

బిట్స్

వణికిస్తున్న చలి



చలి మంట వేసుకున్న గ్రామస్థులు

కెరమెరి, జనవరి 1: మండలంలో వారం రోజులుగా చలి గజగజలాడిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో సాయంత్రం 5 గంటల నుంచే చలిగాలులు వీస్తున్నాయి. ఉదయం పొద్దెక్కిన చలి తీవ్రత తగ్గడం లేదు. చుట్టూ దట్టమైన అడవులు, వాగులు, వంకల నుంచి వీచే శీతల గాలులతో గిరిజన గ్రామాల్లో చలి తీవ్రత అధికంగా ఉంది. దీంతో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే గజగజ వణికిపోతున్నారు. ఉదయం పూట పనులకు వెళ్లే కూలీలు తీవ్ర చలితో సతమతమవుతున్నారు. రాత్రిళ్లు చలి నుంచి ఉపశమనం పొందేందుకు గ్రామస్థులు తమ ఇళ్ల ముందు నెగుళ్లు ఏర్పాటు చేసుకున్నారు.

సీఐగా బాధ్యతల స్వీకరణ

రెబ్బెన, జనవరి 1: రెబ్బెన సీఐగా పురుషోత్తం ఆదివారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెబ్బెన పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నేరాల సంఖ్యను అదుపు చేయడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకోవాలి

లింగాపూర్, జనవరి 1: సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకోవాలని రమాబాయి మహిళా మండలి నాయకురాలు దుర్పతబాయి, ఆనంద, భారతి కోరారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. బుధవారం నిర్వహించే పూలే జయంతిలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పదవీ విరమణ కార్మికులకు సన్మానం

రెబ్బెన, జనవరి 1: బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓపెన్ కాస్టులో పని చేస్తున్న నలుగురు కార్మికులు ఆదివారం పదవీ విరమణ పొందడంతో సోమవారం కార్మికులను ప్రాజెక్టు అధికారి మోహన్‌రెడ్డి, మేనేజర్ రమేశ్ తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఫిట్ కార్యదర్శి భాస్కరాచారి, ఆక్టింగ్ ప్రాజెక్టు ఇంజనీర్ శ్రీనివాసరావు, కార్మికులు, సూపర్‌వైజర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలి'

సిర్పూర్(యూ), జనవరి 1: ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను వెంటనే తొలగించాలని వీటీడీఏ చైర్మన్ భీంరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ లంబాడాలు రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చబడలేదన్నారు. లంబాడాలు దొడ్డి దారిన ఎస్టీ జాబితాలో వచ్చి అసలైన ఆదివాసీలకు అందాల్సిన ఫలాలు వారు పొందుతున్నారన్నారు. ఈ విషయమై ప్రభుత్వంతో పాటు ప్రజాప్రతినిధులకు వివరించామని చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికైనా లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్వంరావు, మాణిక్‌రావు, భీంరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భీమా కోరేగాం ద్విశతాబ్ది విజయోత్సవం

ఆసిఫాబాద్, జనవరి 1: జిల్లా కేంద్రంలో భీమా కోరేగాం ద్విశతాబ్ది విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు అశోక్ మహోల్కర్ మాట్లాడుతూ 1818 జనవరి 1 తేదీన పీష్వా సైన్యానికి, మహార్ రిపబ్లిక్ రెజిమెంట్‌కు మధ్య జరిగిన భీకర యుద్ధంలో 28000 పీష్వా సైన్యాన్ని కేవలం 500 మంది మహార్ సైనికులు వీరోచితంగా పోరాడి ఓడించారని చెప్పారు. కార్యక్రమంలో లుంబినీ దీక్ష భూమి అధ్యక్షుడు తిరుపతి, స్వేరోస్ జోనల్ కార్యదర్శి హేమంత్ షిండె, చైతన్య, శ్యాంరావు దుర్గె, పల్లుయ్య, వినేష్, మనోహర్, తుకారాం, మోహన్, రాజ్‌కుమార్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ఆసిఫాబాద్, జనవరి 1: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. సోమవారం పీఆర్టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఏడాది టీఆర్టీ ద్వారా ఉపాధ్యాయులను నియమించనుందని చెప్పారు. దీంతో విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగకుండా ఉంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ జిల్లా శాఖ పాత్రను కొనియాడారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఏటుకూరి శ్రీనివాసరావు, ఆడె ప్రకాష్, సంఘ సభ్యు లు ఐ.ప్రకాష్, శంకర్, సంతోష్, యు.నరసింహాచారి, డి.లింగారెడ్డి, రమేశ్ ముంజంపల్లి, తిరుపతయ్య, టంటం సత్యనారాయణస్వామి, ఎంఈఓ శంకర్, బి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



పీఆర్టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

సమస్యల పరిష్కారానికి కృషి..

ఆసిఫాబాద్ : మున్నూరు కాపుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. సోమవారం ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్నూరు కాపులు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా కేంద్రంలో సంఘ భవన నిర్మాణం కోసం ఒక ఎకరం భూ మిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కోవ లక్ష్మిని పూల మాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గందం శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి విశ్వప్రసాద్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్ల నారాయణ, మండల ఉపాధ్యక్షుడు బద్రి సత్యానారాయణ, మున్నూరు కాపు సంఘం నాయకులు బండారి రాము, గాజుల జక్కయ్య, గడ్డల వెంకటేశం, మారిశెట్టి రమేశ్, పెద్దపల్లి పోచయ్య, మిట్ట సంతోష్, బాల్దారపు మధుకర్, గడ్డల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి : ఐటీడీఏ చైర్మన్ లక్కెరావు

సిర్పూర్(యూ), జనవరి 1: ఆదివాసీలు తమ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని ఐటీడీఏ చైర్మన్ కనక లక్కెరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిర్పూర్‌కార్ ఆత్రం వంశీయుల పెర్సాపేన్ దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆదివాసీలతో సమావేశమయ్యారు. పలు విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కటోడ ఆత్రం లింబారావు, తోడసం దేవ్‌రావు, ఆత్రం మహదుపటేల్, ఆత్రం సోముపటేల్, ఆత్రం జ్యోతిరాం, జంగు తదితరులు పాల్గొన్నారు.

[redacted] బిట్స్..

గంగాజలం కోసం తరలివెళ్లిన మెస్రం వంశీయులు

జైనూర్, జనవరి 1: ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ జాతర సందర్భంగా నిర్వహించే నాగోబా పూజల కోసం పవిత్రమైన గంగాజలం సేకరణకు సోమవారం మెస్రం వంశీయులు జైనూర్ మండలం నుంచి తరలివెళ్లారు. ఈ సందర్భంగా గౌరి గ్రామస్తులు మెస్రం వంశీయులకు సకల మర్యాదలు కల్పించి సాగనంపారు. ఇందులో భాగంగా మండలంలోని దబోళి, జామ్ని గ్రామాల మీదుగా సిర్పూర్(యు) మండలం వైపు పయనమయ్యారు. గౌరి గ్రామానికి చెందిన కటోడ మెస్రం హన్మంతరావుతో కలిసి గంగాజలం సేకరణకు వందల సంఖ్యలో మెస్రం వంశీయులు తరలివెళ్లారు.

నేటితో ముగియనున్న నామినేషన్లు

కౌటాల, జనవరి 1: కౌటాల ఎంపీటీసీ స్థానానికి జరుగుతున్న ఎన్నికలకు మంగళవారంతో నామినేషన్ పర్వం ముగియనున్నది. గతనెల 22 నుంచి నిర్వహిస్తున్న నామినేషన్లు ఈనెల 2తో ముగియనున్నాయి. ఇప్పటికే అన్ని పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులను కలుపుకుని 11 నామినేషన్లు దాఖలు అయ్యాయి. చివరి రోజు కూడా ఒకటి రెండు నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న ప్రతిపక్షాలు

» ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కౌటాల, జనవరి 1: టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వ లేకపోతున్నాయని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మంగళవారం టీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మూడున్నర ఏళ్లలోనే చేసిన అభివృద్ధి ప్రతిపక్షాలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని కోనప్ప అన్నారు. ప్రతిపక్షాలకు విమర్శించేందుకు ఏం దొరక్కపోవడంతో అనవసరంగా బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి పరిచేందుకు కంకణం కట్టుందన్నారు. చిన్న పిల్లలను పెద్దల వరకు సంక్షేమపథకాలు ప్రవేశపెడుతూ ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. ప్రజాదరణ చూడలేక ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం విచారకరమన్నారు. విద్యార్థులకు సన్నబియ్యం, వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు, కులవృత్తుల వారికి పనిముట్లు, సబ్సిడీ రుణాలు, గొర్రెల పంపిణీ, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలతో పాటు అభివృద్ధిని చూపించే చక్కటి రోడ్లనిర్మాణం కూడా సాగుతోందన్నారు. ఇంత జరుగుతున్నా ప్రతిపక్షాలు ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందుకు రావడం, వారికి అభ్యర్థులు దొరకక పోవడం అందరు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

ఎస్పీఎం కార్మికులకు మంచి రోజులు..

» ఎస్పీఎంలో నేటి నుంచి కార్మికుల శ్రమదానం
» అన్ని డిపార్టుమెంట్‌లను శుభ్రపరిచే కార్యక్రమం
» నూతన కర్మాగారాల పాలసీ పరిధిలోకి ఎస్పీఎం
» ఐఆర్‌పీకి ప్రభుత్వ సహాయం వివరాల అందజేత

కాగజ్‌నగర్, జనవరి 1 : తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద పేపర్ మిల్లు మూతబడి మూడేళ్ల దాటింది. ఇన్నాళ్లు నానా కష్టాలు పడిన కార్మికులకు త్వరలో మంచి రోజులు రానున్నాయి. బడా పారిశ్రామికవేత్తలు మిల్లు పునరుద్ధరణ చేసి నడిపించేందుకు ఆసక్తి చూపించడమే ఇందుకు కారణం.

అయితే అందుకు తగ్గట్టు మిల్లులోని వివిధ డిపార్టుమెంట్లను శుభ్రపరిచేందుకు కూడా అంతా నిర్ణయించుకున్నారు. ఇందుకు కూడా మంగళవారం నుంచి అన్ని డిపార్టుమెంటుల్లో కూడా శ్రమదానంతో శుభ్రపరిచేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. మరో పది రోజుల్లో దేశంలోనే బడా పారిశ్రామికవేత్తలు మిల్లును సందర్శించి టేకోవర్ చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు సమాచారం. దీంతో భవిష్యత్తులో తమకన్నీ మంచి రోజులేనని పలువురు ఎస్పీఎం కార్మికులు బాహాటంగా చర్చించుకుంటున్నారు. కాగా ఇదే విషయాన్ని సిర్పూరు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కూడా కార్మికుల గేటు మీటింగ్‌లో కూడా ప్రస్తావించారు. దీంతో జనవరి నెలలో వచ్చే బడా పారిశ్రామికవేత్తల కోసం అంతా నిరీక్షిస్తున్నారు. ఇందుకు కూడా కార్మికులు తమవంతు మిల్లులో చెత్తను శ్రమదానంతో తొలగించేందుకు అంతా సన్నద్ధం అవుతున్నారు.

నూతన కర్మాగారాల పాలసీలోకి ఎస్పీఎం

తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద పేపర్ మిల్లు మూతబడి మూడేళ్ల దాటింది. ప్రభుత్వం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని మిల్లును పునరుద్ధరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వం ఈ విషయమై పలుమార్లు ఎస్పీఎం యాజమాన్యంతో పూర్తి స్థాయిలో చర్చలు జరిపినప్పటికీ కొలిక్కిరాలేదు. దీంతో మిల్లు పునరుద్ధరణ కోసం నూతన కర్మాగారాల పాలసీ అమలుచేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు గత నెల 29న హైదరాబాద్‌లో జరిగిన పరిశ్రమల ప్రతినిధుల సమావేశంలో కూడా పరిశ్రమల శాఖ కార్యదర్శి చిత్రరంజన్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో మిల్లు ఆస్తులను ఐడీబీఐ అధికారులు స్వాధీనం చేసుకోవడం, బహిరంగ టెండరు ప్రక్రియ నిర్వహించినప్పటికీ కూడా ఎలాంటి పురోగతి కాలేదు. అయితే కొంత మంది బడా కాంట్రాక్టర్లు మిల్లు నుంచి రావాల్సిన అప్పులను వెంటనే చెల్లించాలని ఎన్‌సీఎల్‌టీ కోర్టులో కేసు వేశారు. ఈ కోర్టు సైతం ఐఆర్‌పీ రతన్‌రాజన్‌ను నియమించి మిల్లు భవితవ్యం మార్చి నెలలోపు పూర్తి స్థాయిలో తేల్చాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మిల్లు నుంచి రావాల్సిన డబ్బుల వివరాలను కూడా అందజేయాలని గత నెలలో ప్రకటనలు చేసిన తర్వాత అంతా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. లెక్కల చిట్టా తేలిన తర్వాత కూడా తొమ్మిది మంది బడా పారిశ్రామికవేత్తలు ముందుకు రావటం గొప్ప విషయమని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రకటించారు. దీంతో కార్మికులు మంచి రోజులు రానున్నాయని పేర్కొన్నారు. అయితే మిల్లు పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీల జాబితాను కూడా ఐఆర్‌పీ కూడా అందజేశారు. ప్రధానంగా మిల్లుకు విద్యుత్ సరఫరాలో సబ్సిడీ, ముడి సరుకులో సబ్సిడీ, ఇతర పన్నుల విషయంలో కూడా పూర్తి మినహాయింపు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఇవేకాకుండా ఎస్పీఎం కార్మికులకు 38 నెలల వేతనం కూడా ఇవ్వాలని ఇందుకు రూ.68కోట్లు రావాల్సి ఉందని సిర్పూరు ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో పాటు పలువురు కార్మికులు కలిసి నేరుగా ఐఆర్‌పీకి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో కార్మికులకు కూడా జీతం బకాయి వస్తుందని, తద్వారా తమకు మంచి రోజులు వస్తాయని కార్మికులు ఆశిస్తున్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనప్ప(ఫైల్)

బడా పారిశ్రామికవేత్తల కోసం నిరీక్షణ

ఎస్పీఎం మిల్లును టేకోవర్ చేసుకునేందుకు బడా పారిశ్రామిక వేత్తల కోసం నిరీక్షిస్తున్నారు. మరో పక్షం రోజుల్లో మిల్లులో అన్ని విభాగాల్లో పర్యటించనున్నారు. మిల్లును సందర్శించి తదుపరి చర్యలు చేపట్టేందుకు కూడా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్టు సమాచారం. అయితే ఇందుకు కోసం కార్మికులు కూడా అన్ని విభాగాల్లో పరిశుభ్రంగా ఉంచేందుకు పలు చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు ఎలాంటి రాజకీయాలకు సంబంధం లేకుండా కార్మికులే ముందుకు వచ్చేట్టు చూడాలని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పిలుపునిచ్చారు. ఇతరత్రా అవసరాల కోసం తన జీతం నుంచి కూడా కార్మికుల కోసం ఖర్చుపెడుతానని పేర్కొన్నారు. బడా పారిశ్రామికవేత్తలు సందర్శన జరిపిన తర్వాత మిల్లు పునరుద్ధరణకు అడుగులు పడే అవకాశాలున్నాయని పలువురు కార్మికులు పేర్కొంటున్నారు. అయితే మిల్లు పునరుద్ధరణ విషయంలో ఎన్‌సీఎల్‌టీ కోర్టులోనే ముగ్గురు జడ్జీల సమక్షంలోనే తుది నిర్ణయం తేలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ విషయంలో పలువురి మనోగతం వారి మాటల్లోనే...

కార్మికులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం కృషి..

కోనేరు కోనప్ప, ఎమ్మెల్యే, సిర్పూరు



ఎస్పీఎం కార్మికులు అన్నివిధాలా న్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని మిల్లును పునరుద్ధరించేందుకు పలుమార్లు ఐడీబీఐ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అంతేకాకుండా నూతన కర్మాగారాల పాలసీ కూడా వర్తించేట్టు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వం తరుపున అన్ని రాయితీలు బడా పారిశ్రామికవేత్తలకు వర్తించనున్నాయి. ప్రస్తుత యాజమాన్యం కొంత మంది తొత్తులతో కలిసి నాటకమాడి ఎన్‌సీఎల్‌టీ కోర్టులో కేసు వేసింది. అయినప్పటి రాష్ట్ర ప్రభుత్వం నూతన కర్మాగారాల పాలసీ కింద అమలు చేసింది.

కార్మికులు సంఘటితంగా కలిసిరావాలి..

రాజేశ్వర్, ఎస్పీఎం కార్మికుడు



కార్మికులు సంఘటితంగా కలిసిరావాలి. మిల్లులో అన్ని డిపార్టుమెంటులు శుభ్రపరిచేందుకు తగిన చర్యలు చేపడదాం. అయితే మంగళవారం నుంచి శ్రమదానంలో పాల్గొనేందుకు ముందుకురావాలి. ఇందులో రాజకీయం లేదు.కార్మికులంతా కలిసికట్టుగా శ్రమదానం చేద్దాం. త్వరలో రానున్న బడా పారిశ్రామికవేత్తలు కూడా మిల్లును చూసేందుకు బాగుంటుంది. ఈ విషయంలో కార్మికులు ముందుకురావాలి. మిల్లు పునరుద్ధరణ విషయంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేస్తున్న కృషి బాగుంది. ఇప్పటికే హైదరాబాద్, కొల్‌కొత్తకు కొంత మంది కార్మికులను కూడా తీసుకెళ్లారు. అందరితోను కలిపిస్తున్నారు.

ప్రణాళికాబద్ధమైన ఆలోచన, ఆచరణతో ఉత్తమ ఫలితాలు

» ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్



పోలీసు అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 1: ప్రణాళికాబద్ధమైన ఆలోచన, ఆచరణ మంచి ఫలితాలను ఇస్తుందని ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్ అన్నారు. సోమవారం జిల్లాలోని స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఎస్పీ, జిల్లా పోలీసు అధికారులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్పీ చేతుల మీదుగా కేక్‌ను కట్ చేసి పరస్పరం జిల్లాలోని పోలీసులకు, సాయుధ దళ సిబ్బందికి నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన ఆలోచన, ఆచరణ మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. ఎవరికివారు ఉత్తమంగా పని చేసేందుకు సమష్టిగా విజయాలను పంచుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు నిన్నటి కంటే మెరుగ్గా ఉండాలన్న తపనతో కష్టపడటం, సమాజానికి అత్యుత్తమ సేవలందించాలన్న ధృఢ నిర్ణయంతో ముందుకు వెళ్లాలన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా పోలీసుల నుంచి ప్రజలకు నాణ్యమైన, సత్వర సేవలందించేలా ప్రతి ఒక్కరు కార్యోన్ముఖులు కావాలని కోరారు. జిల్లాలో సిబ్బంది సంక్షేమానికి కూడా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. అనంతరం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి నూతనంగా జిల్లాలో ఏర్పాటు చేయబోయే అంశాల గురించి జిల్లా ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ గోద్రు, డీఎస్పీలు సాంబయ్య, సత్యనారాయణ, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ఎస్పీ ఎస్సై శివకుమార్, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 2, 4, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు పెద్దల సహకారంతో సత్ఫలితాలు సాధిస్తారు. కుటుంబ పెద్దల విషయంలో శుభపరిణామాలు సంభవం. బదిలీలు, మార్పులకు ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యార్థులు పట్టుదలతో వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, ఏజెన్సీలు, రవాణా రంగాల వారికి శుభప్రదం. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. చర్యలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి.



మిథునరాశి: (మే21-జూన్21): వడ్డీలు, అడ్వాన్సులు, పారితోషికాలు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. అవసరానికి డబ్బు సర్దుబాటవుతుంది. పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కొత్త పరిచయాలు ఏర్పడతాయి. జనసంబంధాలు విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. భాగస్వామ్యాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటారు. శ్రీవారు, శ్రీమతి గురించి ఆలోచిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. రాజకీయ, సినీ, ఆధ్యాత్మిక, సేవా రంగాల వారు కొత్త ప్రాజెక్టులు చేపడతారు. గతం నెమరు వేసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్, సమావేశాలు, బృందకార్యక్రమాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపతాయి. మ్యూచువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలకు అనుకూలం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు ఉల్లాసం కలిగిస్తాయి. లక్ష్య సాధనలో పైఅధికారులు, ప్రముఖులు సహకరిస్తారు. గౌరవ పదవులు అందుకుంటారు. కుటుంబ వ్యవహారాలు ఉల్లాసం కలిగిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): టీచర్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగాలకు చెందిన వారికి ప్రోత్సాహకరం. దూరంలో ఉన్న వ్యక్తుల నుంచి కీలక సమాచారం లభిస్తుంది. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పెట్టుబడులు లాభిస్తాయి. రుణాలు, అడ్వాన్సుల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వాయిదాలపై విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవం తోడ్పడుతుంది. దాన ధర్మాలకు వెచ్చిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సంకల్పం నెరవేరుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వైద్యం, పరిశ్రమలు, వ్యవసాయం, హోటల్ రంగాల వారు గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాలు, పర్యటనలు సాంత్వన కలిగిస్తాయి. యోగ ధ్యానాలపై దృష్టి సారిస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకూ ఉద్యమం'

వాంకిడి, జనవరి 1: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకూ ఉద్యమాన్ని శాంతియుతంగా కొనసాగిస్తామని ఆదివాసీ జేఏసీ ప్రధానకార్యదర్శి ఎర్మి శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వలస వచ్చిన లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని రాష్ట్రంలో పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టి సుప్రీం కోర్టు చీఫ్ జెస్టీస్‌కు పంపనున్నట్లు అయన పేర్కొన్నారు. ఆదివాసీలకు ప్రభుత్వ పరంగా వచ్చే సంక్షేమ ఫలాలతో వలస వచ్చిన లంబాడాలు లబ్ధిపొందడంవల్ల అర్హులైన ఆదివాసీలు అభివృద్ధి చెందక ఆర్థికంగా వెనుకబడి పోతున్నారని ఆవేదన చెందారు. ఆదివాసీ హక్కుల సాధనకోసం శాంతియుతంగా ఉద్యమాలు కొనసాగిస్తూ తమ హక్కులను సాధించుకోవల్సి ఉందన్నారు.



మాట్లాడుతున్న ఆదివాసీ జేఏసీ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్

ఈ నెల 4న జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించడం, 15న జిల్లా పాలనాధికారికి వినతిపత్రం అందిస్తామని అయన పేర్కొన్నారు. పోస్టుకార్డు ఉద్యమంతో పాటు తహసీల్, జిల్లా కలెక్టర్‌లకు వినతిపత్రాలు అందించే కార్యక్రమాల్లో ఆదవాసీలు భాగస్వాములు కావాలని అయన కోరారు. కార్యక్రమంలో రాయిసెంటర్ జిల్లా సలహాదారు సోయం భీంరావు, ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు సోయం మాన్కు, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ సంక్షేమ పరిషత్ కార్యవర్గం..

ఆదివాసీ సంక్షేమ పరిషత్ కార్యవర్గాన్ని సోమవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నట్లు ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు కుమురం శంకర్ పేర్కొన్నారు. అధ్యక్షుడిగా కనక అవినాష్, ఉపాధ్యక్షుడిగా పూసం రమేష్, ప్రధానకార్యదర్శిగా మడావి మధుకర్, సంయుక్త కార్యదర్శిగా కోర్వేత లక్ష్మణ్, సభ్యులుగా దేవరావు, ఆడ భగవంత్‌రావు, సోయం సంజీవ్, మడావి చందు, కే చరణ్, పంద్రం వెంకటేష్, కే మోహన్, ఎం నాగులు ఎన్నికైనట్లు శంకర్ తెలిపారు.

జాతీయ స్థాయి కబడ్డీ రెఫరీగా చంద్రయ్య

శ్రీరాంపూర్, జనవరి1: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 31నుంచి జనవరి 5వరకు జరిగే 65వ సీనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా కబడ్డీ అసోసియేషన్ నుంచి చంద్రయ్య రెఫరీగా ఎంపికైనట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్ తెలిపారు. ఆయన సోమవారం సాయంత్రం శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. చంద్రయ్య మంచిర్యాలలోని గుడిపేట 13వ బెటాలియన్ యూనిట్ ఆసుపత్రిలో ఫార్మసిస్టుగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2008లో ఎంహెచ్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ రెఫరీ డిప్లొమా టెస్టులో చంద్రయ్య ఉత్తీర్ణులయ్యారు. 60వ సీనియర్ నేషనల్ కబడ్డీ చాంపియన్‌షిప్ 2012లో కేరళలోని కాసరగోడ్‌లో చంద్రయ్య రెఫరీగా వ్యవహరించాడన్నారు. 23వ సబ్ జూనియర్ నేషనల్ కబడ్డీ చాంపియన్‌షిప్, 2011లో హైదరాబాద్‌లో రెఫరీగా చంద్రయ్య పని చేశాడు. 5వ జాతీయ స్థాయి పైకా కబడ్డీ చాంపియన్‌షిప్, ఆదిలాబాద్ పోటీల్లో, 27వ సబ్ జూనియర్ నేషనల్ కబడ్డీ చాంపియన్‌షిప్ హైదరాబాద్‌లో జరిగిన పోటీల్లో చంద్రయ్య రెఫరీగా వ్యవహరించాడు. నాలుగు సార్లు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు రెఫరీగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ నుంచి విధులు నిర్వర్తించాడు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు రెఫరీగా ఎంపికైన చంద్రయ్యను జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి రఘునాథరెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే దివాకర్‌రావు, సహాయ కార్యదర్శి రాజేంద్రపాణి, పీఈటీలు అభినందించారు.



చంద్రయ్య

'ఆదివాసీలు చదువులో ముందుండాలి'

జన్నారం, జనవరి 1: ఆదివాసీలు చదువులో ముందుండాలని వరంగల్ ఏసీపీ వెంకటేశ్వరబాబు సూచించారు. సోమవారం మండలంలోని పొన్కల్ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆదివాసీ గ్రామమైన కొత్తపుట్టిగూడ, సింగరాయిపేట గ్రామాలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆదివాసీలు ముఖ్యంగా జన్నారం పరిసర ప్రాంతాల వారు చదువుల్లో వెనుకబడి ఉన్నారన్నారు. చదువుకుంటే సమాజాన్ని తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. రిజర్వేషన్ల సమస్యలను అసెంబ్లీ, కోర్టులలో తేల్చుకోవాలని, కొట్లాటలతో రావాని అన్నారు. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా పోరాడాలని సూచించారు.

కార్యక్రమంలో లక్షెట్టిపేట సీఐ ప్రతాప్, ఎస్సై లు దత్తాత్రి, తహసోద్దీన్, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన టీ - 20 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు

మంచిర్యాల రూరల్, జనవరి 1: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆద్వర్యంలో హాజీపూర్ మండలంలోని గుడిపేట టీఎస్ఎస్‌పీ(తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్) 13వ బెటాలియన్ మైదానంలో నిర్వహిస్తున్న వెంకటస్వామి మెమోరియల్ టీ - 20 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు సోమవారం ముగిశాయి. లీగ్ పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్లు పాల్గొనగా మూడు రోజుల పాటు సాగిన మ్యాచ్ వివరాలు, స్కోర్ బోర్డ్ జాబితాలు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)కు జిల్లా క్రికెట్ అసోసియేషన్ వారు పంపించారు. లీగ్ మ్యాచ్‌లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోదాటి ప్రదీప్, కోచ్ ప్రదీప్, సభ్యులు వేణు, సెలెక్షన్ కమిటీ సభ్యుడు సమ్మయ్య ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగాయి.

కుమరం భీం ఆసిఫాబాద్ జట్టు..

టీ - 20 లీగ్ మ్యాచ్ రెండవ సెషన్‌లో చివరి లీగ్ పోటీల్లో కుమరం భీం ఆసిఫాబాద్ - నిర్మల్ తలపడ్డాయి. ఆసిఫాబాద్ జట్టు ఆసిఫాబాద్ జిల్లా జట్టు 141 పరుగులతో విజయం సాధించింది. సెంచరీ చేసిన శ్రీనుకు మ్యాన్ ఆఫ్‌ధి మ్యాచ్ అవార్డు లభించింది.

ఆదిలాబాద్ జిల్లా జట్టు ..

మొదటి సెషన్‌లో ఆదిలాబాద్ - మంచిర్యాల జిల్లా జట్లు తలపడగా ఆదిలాబాద్ జిల్లా జట్టు ఒక వికెట్ తేడాతో విజయం సాధించింది. ఆదిలాబాద్ క్రీడాకారుడు లుక్మాన్ మ్యాన్ ఆఫ్‌దీమ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన: విప్

మందమర్రి, జనవరి 1: ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యాబోధన అందడంతో పాటు మంచి ఫలితాలు సాధిస్తున్నారని దీనికి కారణం ఉపాధ్యాయులేనని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెండోజోన్‌లోని ఆయన నివాసంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ క్యాలెండర్‌ను ఆసంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీమాంధ్రపాలనలో ప్రభుత్వ విద్యావిధానం అస్తవ్యస్థంగా ఉండేదన్నారు. స్వరాష్ట్రంలో విద్యాభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నదన్నారు. అందరికి మంచి విద్యను అందించాలనే సంకల్పంతో కేజీ టూ పీజీ ఉచిత విద్యను ప్రవేశపెట్టిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. అంతేకాకుండ ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలను పరిష్కరించి వారి హక్కులకు పెద్దపీట వేస్తున్నామన్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘానికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో టీటీయూ అధ్యక్షుడు కల్వల రాజగట్టయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, జిల్లా పట్టణ నాయకులు నిమ్మల రమేశ్, దాగాం ప్రశాంత్, గాజుల శంకర్, శివరామకృష్ణ, వెంకటస్వామి, లింగయ్య, రమేశ్, ఎస్. లక్ష్మయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



టీటీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఓదెలు

సీపీఎస్‌ను రద్దు చేయాలని వినతి..

ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన కంట్రిబ్యూటరి పెన్షన్ విధానం(సీపీఎస్) రద్దు చేయాలని కోరుతూ సోమవారం టీటీయూ ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలుకు వినతిపత్రం సమర్పించారు. వీరంతా విప్ నివాసానికి తరలివచ్చి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎస్ విధానం వల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు వివరించారు. సీపీఎస్ పింఛన్ విధానం రద్దు చేయకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. ఉద్యోగ విరమణ పొందిన తరువాత జీవనం సాగించడానికి డబ్బులు లేక అర్ధాకలితో అలమటించే పరిస్థితులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పింఛన్ మూలాధారమని అలాంటి పింఛన్ లేకపోతే పరిస్థితి ఏంటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన విప్ తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీటీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర, జిల్లా పట్టణ నాయకులు పాల్గొన్నారు.

'బెల్లంపల్లి ఏరియాకు ఉజ్వల భవిష్యత్'

రెబ్బెన, జనవరి 1: బెల్లంపల్లి ఏరియాకు ఉజ్వల భవిష్యత్ ఉందని ఏరియా జీఎం రవిశంకర్ తెలిపారు. సోమవారం గోలేటి టౌన్ షిప్‌లోని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త సంవత్సరంలో ఏరియాలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి సింగరేణి యజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. డీఎంపీ ఫండ్ ద్వారా కుమరం భీం జిల్లాకు సింగరేణి యజమాన్యం ఇప్పటికే రూ.51 కోట్లు ఖర్చు చేసిందన్నారు. డిసెంబరు వరకు వార్షిక ఉత్పత్తి లక్ష్యాల్లో 104 శాతంతో బెల్లంపల్లి గనులు ముందున్నాయన్నారు. సమావేశంలో డీవైపీఎంలు సుదర్శణం, రామశాస్త్రీ, రాజేశ్వర్, ఐఈడీ యోహన్ పాల్గొన్నారు.

విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గు సరఫరా చేద్దాం

▸▸ 24 గంటల విద్యుత్ సరఫరా లక్ష్యం అమలులో సింగరేణి బాధ్యత చాలా ఉంది ▸▸ సీఎండీ ఎన్ శ్రీధర్

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల)

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుంచి రాష్ట్ర వ్యవసాయ రంగానికి, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించి ఆ మేరకు అమలు ప్రారంభించిన నేపథ్యంలో విద్యుX సంస్థలకు తగినంత బొగ్గు సరఫరాను నిరంతరాయంగా అందించడానికి సంస్థ సంసిద్ధంగా ఉందని, ఈ మేరకు సింగరేణీయులంతా మరింతగా కృషి చేయాలని సీఎండీ ఎన్ శ్రీధర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 24 గంటల విద్యుX సరఫరా లక్ష్యంలో సింగరేణి బాధ్యత చాలా ఉందని ఆయన తెలిపారు. డిసెంబర్, 2017 వరకు సింగరేణి సాధించిన ప్రగతిని సీఎండీ సోమవారం సమీక్షించారు. గత ఏడాది కన్నా బొగ్గు రవాణా, ఓవర్‌బర్డన్ తొలగింపులో సంస్థ ప్రగతిని సాధించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ బొగ్గు ఉత్పత్తిలో మరింత పుంజుకోవాలని కోరారు. 2016 డిసెంబరు నాటికి సంస్థ 427 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేయగా, 2017 డిసెంబరు నాటికి 90 శాతం వృద్ధితో 467 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసిందన్నారు. 221.7 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డన్ గత ఏడాది తొలగించగా 2017లో 20 శాతం వృద్ధితో 282.9 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డన్ తొలగించామన్నారు. కంపెనీ వార్షిక లక్ష్యాల సాధన దిశగా పరుగులు పెడుతున్నదని, ఈ ఆర్థిక సంవత్సరంలోని మొదటి 9 నెలల కాలానికి బొగ్గు రవాణా లక్ష్యం 461 లక్షల టన్నులు కాగా, 101 శాతంతో 467 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిపిందన్నారు. 419 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని కంపెనీ సాధించిందన్నారు. డిసెంబర్ 27, 2017న 2 లక్షల 12 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించి 2 లక్షల 16 వేల టన్నుల బొగ్గును రవాణా చేశామని సీఎండీ తెలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు, పరిశ్రమలకు రానున్న 90 రోజుల కాలంలో ప్రతీ రోజు 2.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సరఫరా 24 గంటలు చేయడానికి చేసిన ప్రకటన నేపథ్యంలో సింగరేణి బొగ్గు సరఫరా ఒప్పందం గల అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు, ఇతర పరిశ్రమలకు కొరత లేకుండా సరఫరా చేయాలని ఆయన కోరారు.



సీఎండీ ఎన్ శ్రీధర్

మందమర్రిలో అపారమైన బొగ్గు నిక్షేపాలు

మందమర్రి, జనవరి 1: మందమర్రి ఏరియాలో అపారమైన బొగ్గునిక్షేపాలు ఉన్నాయి. ఏరియాలోని పలు గ్రామాల శివార్లలో బొగ్గు నిక్షేపాలు ఉన్నట్టు సింగరేణి ఎక్స్‌ఫ్లోరి డిపార్ట్‌మెంట్ సర్వేలో వెల్లడైంది. ఇప్పటికే మందమర్రిలోని శ్రావణపల్లి గ్రామ శివారులో ఎక్స్‌ఫ్లోరి డిపార్ట్‌మెంట్ బొగ్గుకు సంబంధించి బోర్‌వెల్ పనులు చేపడుతున్నారు. అంతేకాకుండా కేకే5 గనికి సంబంధించి శంకర్‌పల్లి గ్రామ శివారులో కూడా కేకే6 ఎక్స్‌టెన్షన్ గని ఏర్పాటు చేయడంపై కూడా అధికారులు దృష్టి సారించారు. ఇప్పటికే ఏరియాలోని కాసిపేట గనికి సంబంధించి కాసిపేట2 ఎక్స్‌టెన్షన్ గనిని సైతం ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. 2017 మే నెలలో కళ్యాణిఖని ఓపెన్‌కాస్టులో ప్రారంభించగా పెద్ద మొత్తంలో బొగ్గు ఉత్పత్తిని సాధిస్తున్నారు. మందమర్రి ఏరియా పరిసర ప్రాంతాల్లో నాణ్యమైన బొగ్గు ఉన్నట్టు ఎక్స్‌ఫ్లోరి డిపార్ట్‌మెంట్ ద్వారా తెలుస్తోంది. శ్రావణపల్లిలో భూగర్భ గని లేదా ఉపరితల గని ఏర్పాటు చేయాలా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నట్టు తెలుస్తున్నది. రానున్న రోజుల్లో బొగ్గు అవసరాల దృష్ట్యా కొత్త ప్రాజెక్టుల ఏర్పాటే లక్ష్యంగా యాజమాన్యం ముందుకు వెళ్తున్నది. ఏదేమైనా కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్లడంతో పాటు వాటి ప్రారంభమే లక్ష్యంగా కసరత్తులు ప్రారంభించినట్టు తెలుస్తున్నది.

డిస్మిస్డ్ కార్మికులకు అవకాశం ఇవ్వాలి

గోదావరిఖని, జనవరి 1 : సింగరేణిలో పని చేస్తూ గైర్హాజరితో డిస్మిస్డ్ అయిన కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక అవకాశం ఇవ్వాలని సింగరేణి డిస్మిస్డ్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆరుముళ్ల వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానికప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడితే డిస్మిస్ అయిన కార్మికులకు ఉద్యోగాలు వస్తాయని భావించామన్నారు. ఈ విషయంపై త్వరలో కేసీఆర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామని, అందుకు కోల్‌బెల్ట్ ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. సమావేశంలో నాయకులు ప్రభాకర్, కుమారస్వామి, అంకూస్‌మియా, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎస్‌డీఎల్ యంత్ర ఉత్పత్తిలో

ఆర్కెన్యూటెక్‌కు ప్రథమ బహుమతి

▸▸ కార్మికులకు గోల్డ్‌మెడల్ అందజేసిన జీఎం సుభాని ▸▸ గని ఆవరణలో సంబరాలు

శ్రీరాంపూర్, జనవరి1: సింగరేణి స్థాయిలో కంపెనీ లెవల్‌లో ఎస్‌డీఎల్ యంత్రాలతో అత్యధిక ఉత్పత్తి సాధించిన గనిగా ఆర్కెన్యూటెక్ గోల్డ్‌మెడల్ సాధించడం జీఎం సుభాని పేర్కొన్నారు. సోమవారం ఆర్కెన్యూటెక్ గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కార్మికులకు, అధికారులకు గోల్డ్‌మెడల్, ప్రశంస పత్రాలు అందజేసి మాట్లాడారు. యంత్రాలతో ఉత్పత్తి లక్ష్యాలను భూగర్భగనిలో అధిగమించడం కార్మికులకు చేస్తున్న కృషిని కార్మికుల కుటుంబ సభ్యులకు తెలిసేలా కృషి చేయాలన్నారు. కొత్త సంవత్సరంలో ఇదే స్ఫూర్తితో పని చేసి గనిని లాభాల్లో నడిపించాలని కోరారు. కార్మికుల కుటుంబాల సంక్షేమం, వారికి ప్రశాతంత కల్పించేందుకు మనోరంజన్ సముదాయ్‌లో సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సర్వీస్ లింక్‌డ్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్కె-7 గ్రూపు గనుల ఏజెంట్ జాన్‌ఆనంద్, మేనేజర్ వెంగల్‌రావు, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, గని రక్షణాధికారి లక్ష్మయ్య, ఫిట్ ఇంజనీర్ చారి, మాధవ్, గుర్తింపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఆర్కె-6గనిలో మాట్లాడుతున్న జీఎం సుభాని

▸▸ మాస్టర్ అథ్లెటిక్స్‌కు సన్మానం..

బెల్లంపల్లిలో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించిన శ్రీరాంపూర్‌కు చెందిన సెక్యూరిటిగార్డు శ్రీనివాస్ సతీమణి గరిగే మాధవిని సోమవారం జీఎం సుభాని సత్కరించి అభినందించారు. మాధవి ఐదు కిలోమీటర్ల వాకింగ్, 400మీటర్ల రిలే రేసులో రెండు గోల్డ్‌మెడల్స్ సాధించి జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైంది. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఎస్‌ఓటుజీఎం సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, డీజీఎం సివిల్ శ్రీనివాసరావు, ఏజీఎం పణి, పీఎం కిరణ్, తుకారాం పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి ఐఎన్‌టీయూసీ ఉద్యమం'



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జనక్ ప్రసాద్

గోదావరిఖని, జనవరి 1: సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) ఉద్యమం చేపడుతుందని ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్ ప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తింపు ఎన్నికలకు ముందు కార్మికులకు అనేక వాగ్దానాలు ఇచ్చినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఎన్నికలు జరిగి మూడు నెలలు గడిచినప్పటికీ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. గుర్తింపు హోదా వచ్చినప్పటికీ టీబీజీకేఎస్ బాధ్యతగా వ్యవహరించడం లేదని, రెండేళ్ల నుంచి యాజమాన్యంతో ఎలాంటి సంప్రదింపుల సమావేశాలు జరుగలేదని జనక్ ప్రసాద్ మండిపడ్డారు. సమస్యల పరిష్కారానికి మార్గాలైన సేఫ్టీ, స్ట్రక్చర్, ట్రైపార్టియేట్ సమావేశాలు జరుపకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. యాజమాన్యం గానీ, టీబీజీకేఎస్ కానీ సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని జనక్ ప్రసాద్ ఆరోపించారు. ఇప్పటికైనా సీఎం హామీ మేరకు వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టాలని, రూ.10లక్షల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, కోరుకున్న పేరు కొనసాగించడం, క్యాడర్ స్కీమ్, ప్రమోషన్ పాలసీ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు భరోసా కల్పించేలా తాము జనవరి 1 నుంచి జూన్ 30వరకు రెండు బృందాలుగా సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో పర్యటించి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని జనక్‌ప్రసాద్ తెలిపారు. సమావేశంలో నాయకులు నర్సింహారెడ్డి, రాజలింగం, కుమారస్వామి, ధర్మపురి, విజయ్‌మోహన్, మనోహర్, సాగర్, సదానందం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బిట్స్

ఓసీపీ ఆవిర్భావ దినోత్సవం

శ్రీరాంపూర్, జనవరి1: శ్రీరాంపూర్‌లోని ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రాజెక్టు ఆఫీసర్ కవీంద్ర ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి కార్మికులు, అధికారులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి కవీంద్ర మాట్లాడుతూ ఓసీపీ ఆవిర్భావం నుంచి లక్ష్యాలను అధిగమిస్తూ ఓసీపీ సింగరేణికే గర్వకారణంగా నిలిచిందన్నారు. జైపూర్ థర్మర్ పవర్ కేంద్రానికి రోజుకు 10వేల టన్నుల బొగ్గు సరఫరా చేస్తున్నామన్నారు. థర్మల్ కేంద్రానికి రైల్వే మార్గం ద్వారా పంపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, కొత్తగా ఓసీపీలో కోల్ హ్యాండింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓసీపీ ఓబీ మట్టి నుంచి ఇసుక తయారు చేసే విధానం విజయవంతమైందన్నారు. కంపెనీ నిర్దేశించిన లక్ష్యాన్ని కార్మికులు, అధికారులు సాధించాలన్నారు. కార్యక్రమంలో గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్, రక్షణాధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, ఇంజనీర్ రవీందర్, రాజేశ్వర్‌రావు, గుర్తింపు సంఘం నాయకులు మల్లారెడ్డి, మహిపల్‌రెడ్డి, అన్నయ్య, ఫిట్ కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటీయూసీ నాయకుడు బాజీసైదా, కార్మికులు పాల్గొన్నారు.

కార్మికుల పదవీ విరమణ

శ్రీరాంపూర్, జనవరి1: శ్రీరాంపూర్‌లోని ఆర్కె-7గనిలో సోమవారం పదవీ విరమణ చేసిన కోల్‌కట్టర్ అక్కాల రాములు, బొడ్డు మైసయ్య, జనరల్ మజ్దూర్లు మెరుగు ఐలయ్య, కుంట మల్లులను గని ఇన్‌చార్జి మేనేజర్ ఘనంగా సన్మానించారు. ఆర్కె-6గనిలో పని చేస్తూ పదవీ విరమణ చేసిన కోల్‌కట్టర్ ముద్దసాని రాములు, ట్రామర్లు బానోతు చందు, లైన్‌మెన్ చిన్నన్న, ఎర్రయ్య, బండారి చంద్రమౌళి, లింగారెడ్డి, ఎల్లయ్య, వీరమల్లు, పోశం, తిరుపతయ్య, రామయ్య, పెంటయ్య, రాయమల్లు, గురువయ్య, రాయమల్లులను గని మేనేజర్ సత్యనారాయణ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. రక్షణాధికారి శ్రీనివాసరావు, ఆర్కె-7గని డిప్యూటీ మేనేజర్ సంపత్, టీబీజీకేఎస్ నాయకుడు నోముల మొండయ్య, కాశీరావు, పానుగంటి సత్తయ్య పాల్గొన్నారు.

గనుల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

శ్రీరాంపూర్, జనవరి1: శ్రీరాంపూర్‌లోని సింగరేణి గనులు, ఏరియా వర్క్‌షాప్, స్టోర్, సీహెచ్‌పీ, ఓసీపీ, తదితర విభాగాల్లో సోమవారం నూతన సంవత్సరం వేడుకలను తెలంగాణ ఆటపాటలు, బృంద నృత్యాలతో జరుపుకున్నారు. అన్ని గనుల వద్ద మేనేజర్లు, అధికారులు గుర్తింపు సంఘం నాయకులు కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఆర్కెన్యూటెక్ గనిలో జీఎం సుభాని కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ప్రారంభించారు. ఎస్‌ఓటుజీఎం సత్యనారాయణ, డీజీఎం పర్సనల్ చిత్తరంజన్‌కుమార్, ఓసీపీ అధికారి కవీంద్ర, మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి, జాన్‌ఆనంద్, మధుసూదన్, ఏజీఎం ఫణి, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, రాళ్ళబండి రాజన్న, మల్లారెడ్డి, పాల్గొన్నారు.

క్రైమ్ బిట్స్..

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



మృతి చెందిన స్వామి (ఫైల్)

రామకృష్ణాపూర్, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను జరుపుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటనలో మరొకరికి గాయాలయ్యాయి. సోమవారం తెల్లవారు జామున 3గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఎస్సై ప్రేంకుమార్ కథనం ప్రకారం... రామాలయం ఏరియాకు చెందిన మేకల స్వామి (24) మరో మిత్రుడు సాగర్ నూతన సంవత్సర వేడుకలను జరుపుకొని ఆర్కే-1 నుంచి రామాలయం వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో జోడు పంపుల ఏరియా వద్ద స్పీడ్‌బ్రేకర్ దగ్గర వాహనం అదుపుతప్పి కింద పడ్డారు. దీంతో తలకు తీవ్రగాయాలు కావడంతో స్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. సాగర్‌కు తీవ్రగాయాలయ్యాయి. సాగర్‌ను మంచిర్యాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బూర్గుడలో ఒకరికి గాయాలు

ఆసిఫాబాద్, జనవరి 1: ఆసిఫాబాద్ మండలంలోని బూర్గుడ సమీపంలో సోమవారం బొలెరో, ద్విచక్ర వాహనం ఢీ కొన్న సంఘటనలో అదే గ్రామానికి చెందిన పూదరి నారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. పూదరి నారాయణ వ్యవసాయ పనులను ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా ఆసిఫాబాద్ నుంచి రెబ్బెన వైపు వెళ్తున్న బొలెరో వ్యాన్ ఢీ కొట్టింది. దీంతో నారాయణకు ముఖంపై, కాళ్లు, చేతులపై గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం ఆయనను మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు.

లఘు చిత్రం విడుదల

రెబ్బెన, జనవరి 1: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం 'చివరి మజిలీ' అనే లఘు చిత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు ఇగురపు రాజశేఖర్ మాట్లాడుతూ ఎందరో యువకులు ప్రేమ విఫలమై భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. అటువంటి వారికి కనువిప్పు కలిగించాలనే ఉద్దేశ్యంతో ఈ లఘు చిత్రాన్ని రూపొందించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో లఘు చిత్రం పాత్రదారులు మహేందర్, రామకృష్ణ, స్వామి, శివాజీ, సాయి, రాజ్‌కుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

'మావోయిస్టుల మాత' మరిలేరు

» బెల్లంపల్లిలో కన్ను మూసిన లక్ష్మమ్మ » ఉద్యమంలో ఇద్దరు బిడ్డలనూ కోల్పోయిన మాతృమూర్తి » పలువురి నివాళి

మంచిర్యాల, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు ఆమె ఇల్లు ఉద్యమ పాఠశాల. ఎందరో మావోయిస్టు నేతలు ఆమె చేతి ముద్ద తిన్నవారే! దేవుళ్ల చిత్రపటాల నడుమ మావోయిస్టుల ఫొటోలు ఉంచి పూజించిన తెగువ ఆమెది. పోలీసులకు బెదిరింపులకు లొంగక ఎదురొడ్డి నిలిచిన ధీశాలి. జిల్లా మావోయిస్టుల మాతగా పేరుగాంచిన గజ్జెల లక్ష్మి అలియాస్ లక్ష్మమ్మ(95) సోమవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని ఆమె స్వగృహంలో మరణించారు. ఆమె కొడుకు గజ్జెల గంగారాం, కూతురు గజ్జెల సరోజ ఇద్దరూ ప్రముఖ మావోయిస్టు నేతలే! ఇద్దరూ ఉద్యమం కోసం ప్రాణత్యాగం చేశారు. 1981 సెప్టెంబర్ 8న ఇంద్రవెల్లి అటవీప్రాంతంలో బాంబు పేలి కొడుకు గజ్జెల గంగారాం మరణించాడు. కూతురు గజ్జెల సరోజ అలియాస్ అమరక్క (ప్రముఖ మావోయిస్టు నేత నల్లా ఆదిరెడ్డి భార్య)దండకారణ్యంలో పార్టీ బాధ్యతల్లో ఉండి 2013 డిసెంబర్ 13న ఎన్‌కౌంటర్‌లో నేలకొరిగింది.



మృతి చెందిన గజ్జెల లక్ష్మి

● లక్ష్మమ్మ పేరు తెలియనివారు లేరు..

బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల ప్రాంతంలో నివసించే గజ్జెల లక్ష్మి (95)అంటే తెలియనివారుండరు. 1970వ దశకంలో ఆమె ఇల్లు నక్సలైట్లకు ఉద్యమకేంద్రంగా ఉండేది. అక్కడ ఎన్నోసార్లు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులు సమావేశమై ఉద్యమ కార్యకలాపాలపై చర్చించేవారని చెబుతారు. ఎంతమంది వచ్చినా అందరికీ భోజనాలు వండి, వడ్డించేదట! ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయవద్దని లక్ష్మమ్మ హితబోధ చేసేవారని చెబుతారు. ఆమె చేతి ముద్ద తిన్న ఎంతో మంది వివిధ ఎన్‌కౌంటర్లలో పిట్టల్లా రాలిపోతుంటే కన్నీరుపెట్టేవారు.

● మావోయిస్టుల చిత్రపటాలకు పూజలు..

లక్ష్మమ్మ తన ఇంట్లో దేవుళ్ల చిత్రపటాల నడుమ తన ఇద్దరు పిల్లలు, మావోయిస్టుల ఫొటోలు పెట్టుకొని పూజలు చేసేవారు. తన కొడుకు, కూతురు బడుగు,బలహీన వర్గాల ప్రజల కోసం అమరులయ్యారనీ, అందుకు తాను గర్విస్తున్నానని లక్ష్మమ్మ బాహాటంగా చెప్పేవారు. ఒకదశలో ఆమెపై పోలీసుల వేధింపులు తీవ్రమయ్యాయి. అయినప్పటికీ ఆమె అదిరింది లేదు.. బెదిరింది లేదు.. ఆమెది తుదికంటా ధిక్కారస్వరమే! అందుకే జిల్లా మావోయిస్టులు, లక్ష్మమ్మను తమ తల్లిగా చెప్పుకుంటారు. ఆమె మృతి పట్ల పలువురు ఉద్యమ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం విప్లవ సంప్రదాయాలతో బెల్లంపల్లిలో లక్ష్మమ్మ అంత్యక్రియలు జరిగాయి. మాజీ మావోయిస్టు నేత ఎండీ హుస్సేన్, ప్రముఖ రచయిత అల్లం రాజయ్య, బంధుమిత్రుల సంఘం నాయకురాలు శాంతక్క, తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

● లక్ష్మమ్మకు పలువురి నివాళి..

బెల్లంపల్లి టౌన్ : గజ్జెల లక్ష్మవ తెలంగాణ ప్రజాస్వామ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ బండి దుర్గ ప్రసాద్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్‌ నారాయణరావు, మాన హక్కుల వేదిక సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి చాంద్‌పాష నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కన్నాల బస్తిలోని లక్ష్మవ్వ నివాసం నుంచి ప్రారంభమైన అంతిమయాత్ర వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్దకు కొనసాగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి చిలుముల శంకర్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కట్కం సతీష్, టీడీపీ నాయకులు ఎండి మూసుఫ్, ఒరుగంటి రవిందర్, తెలంగాణ ప్రజాఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి గాండ్ల మల్లేశం, విరసం సభ్యుడు బాలసాని రాజయ్య, మున్సిపల్ కో అప్షన్ సభ్యుడు ఏలూరీ వెంకటేశ్‌ తదితరులు పాల్గొన్నారు. అంతకముందు మంచిర్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ రేణికుంట్ల ప్రవీణ్, మాజీ ఎంపీపీ తొంగల మల్లేశ్‌, టీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు నారాయణ, సీపీఐ పట్టణ కార్యదర్శి మంతెన మల్లేశ్‌, కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లారపు చిన్నరాజం, టీబీజీకెఎస్ నాయకుడు దామెర సదానందం, విద్యుత్‌ శాఖ ఏఈలు మిట్టపెల్లి మల్లయ్య, అరికిల్ల రాజన్న, లయన్స్ క్లబ్ కార్యదర్శి పైడాకుల రాజన్న, తెలంగాణ పదవి విరమణ కార్మికుల సంఘం నాయకుడు గజెల్లి వెంకటయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.



లక్ష్మమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

అంతర్రాష్ట్ర ముఠా వరుస చోరీలు

» పక్కా ప్రణాళికతో తప్పించుకుంటున్న దుండగులు » సీసీ ఫుటేజీల ఆధారంగా కేసును ఛేదిస్తున్న పోలీసులు



చోరీ జరిగిన మీనాక్షి జువెల్లర్స్ దుకాణం(ఫైల్)

కాగజ్‌నగర్, జనవరి 1: ఇటీవల కాలంలో అంతర్రాష్ట్ర ముఠా వరుస చోరీలకు పాల్పడుతున్నది. పక్కా ప్రణాళికతో వ్యవహరిస్తున్న దుండగులు పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటున్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో రెండు రోజుల క్రితం మీనాక్షీ జ్యువెల్లర్స్‌లో జరిగిన చోరీ సంచలనం రేపింది. పట్టణ నడి బొడ్డున ఉన్న ఈ దుకాణంలో చోరీకి పాల్పడింది. అంతర్రాష్ట్ర ముఠా సభ్యులేనని పోలీసులు నిర్ధారించారు. ఈ విషయంపై పోలీసులు పూర్తి స్థాయిలో వాకాబు చేస్తున్నారు. వాహనం ఎక్కడి నుంచి వచ్చింది.. వాహనం నంబరు తదితర వాటిపై నిఘా పెట్టారు. మీనాక్షి జ్యువెల్లర్స్‌లో 60 తులాల బంగారం చోరీ కావడంతో పోలీసులు ఈ కేసును ఛేధించేందుకు యత్నిస్తున్నారు. కాగా దుండగులు సీసీ కెమెరాలకు చిక్కకుండా వాటి కనెక్షన్‌ను కూడా తొలగించారు. ఇదే విధనంగా నెల రోజుల క్రితం కాగజ్‌నగర్ పట్టణంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో ఒకరి ఇంట్లో, సిర్పూరు(టి)లోని పలు ఇండ్లలో కూడా ఏకకాలంగా చోరీలకు పాల్పడ్డారు. ఈ విషయంపై కూడా పోలీసులు విచారణ చేపడుతున్నారు. గత నెలలో కూడా వేంపల్లిలో ఉన్న రైస్ మిల్లు రూ.16లక్షలు చోరికి పాల్పడిన వారి కేసును కూడా పది నిమిషాల్లో వ్యవధిలోనే తేల్చారు. ఈ కేసులో స్థానికుల హస్తం ఉన్నట్టు తేలింది. ఇదే కోవలో మీనాక్షి జ్యువెల్లర్స్ జరిగిన చోరి కేసుపై కూడా స్థానికుల హస్తం ఉండి ఉండోచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ దుకాణంలో పక్షం రోజులుగా సీసీ కెమెరాలు పనిచేయక పోవడంపై ఆరా తీస్తున్నారు. ముందస్తుగా వాహనం తీసుకొచ్చి ఇదే దుకాణం ముందు పెట్టడంపై పోలీసులు స్థానికులపై కూడా అన్ని కోణాల్లో ఆరా తీస్తున్నారు. స్థానికుల సహకారం లేనిదే ఈ చోరీ జరుగడం అసాధ్యమని భావిస్తున్నారు. కాగజ్‌నగర్‌లోని అన్ని దుకాణాల్లో ఉన్న సీసీ ఫుటేజ్‌ల సేకరించేందుకు పోలీసులు నిమగ్నయ్యారు. కాగజ్‌నగర్ పట్టణంల 50 వేల జనాభా ఉండగా ఇందుకు 45 పోలీస్ సిబ్బంది ఉండాల్సి ఉండగా కేవలం 23 మందితోనే విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో బందోబస్తులకు కొంత మంది, ఇతరాత్ర వాటికి పోవటంతో పూర్తి స్తాయిలో పర్యవేక్షణ చేయలేక పోతున్నట్టు ఆరోపణలున్నాయి. అలాగే మరో ఎస్సై పోస్టు కూడా ఖాళీగానే ఉంది. దీంతో పూర్తి స్తాయిలో పట్టు సాధించలేక పోతున్నట్టు అవగతమవుతున్నది. వీటికి తోటు కాగజ్‌నగర్ పట్టణంలో కూడా సెంట్రల్ లైటింగ్ సిస్టం కూడా పూర్తిగా పని చేయక పోవడంతో వాహనం పోతునప్పటికీ సీసీ కెమెరాకు చిక్కకుండా పోతున్నట్టు స్పష్టంగా తెలుస్తున్నది. ఈ విషయమై డీఎస్పీ పి.సాంబయ్యను వివరణ కోరగా రెండు రోజుల క్రితం జరిగిన చోరీ కేసులో పూర్తి స్థాయిలో వాకాబు చేస్తున్నామన్నారు. సీసీ ఫుటేజీలను తీసుకుంటున్నామని చెప్పారు. స్థానికుల హస్తంపై కూడా ఆరా తీస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అనుమానం ఉన్న వారిపై విచారణ చేపడుతున్నామని పేర్కొన్నారు.

'అధికారులు, సిబ్బంది సమష్టిగా పని చేయండి'



చిర్నారులతో కేక్ కట్ చేయిస్తున్న సీపీ దుగ్గల్

గోదావరిఖని, జనవరి 1 : కమిషనరేట్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది సమష్టిగా పని చేసి కమిషనరేట్‌కు పేరు తీసుకురావాలని కమిషనర్ విక్రమ్‌జీత్ దుగ్గల్ సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం డీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులు కమిషనర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శాంతిభద్రతలను నియంత్రిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. సమావేశంలో మంచిర్యాల, పెద్దపల్లి డీసీపీ వేణుగోపాల్‌రావు, అడిషనల్ డీసీపీ రవికుమార్, గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు, ట్రాఫిక్ ఏసీపీ వెంకటరమణ, సీసీఎస్ ఏసీపీ చంద్రయ్య, వన్‌టౌన్ సీఐ కృష్ణ పాల్గొన్నారు. ఆదివారం రాత్రి స్థానిక సీఎస్ఐ చర్చిలో జరిగిన ప్రార్థనల్లో కమిషనర్ విక్రమ్ జీత్‌దుగ్గల్ పాల్గొన్నారు. అమ్మపరివార్, ఆదరణ ఆశ్రమాలకు చెందిన విద్యార్థుల మధ్య చర్చిలో నూతన సంతవ్సర వేడుకలు జరుపకున్నారు. ఆయన వెంట అడిషనల్ డీసీపీ రవికుమార్, ఏసీపీలు, చర్చి పాస్టర్లు సుదర్శన్, విక్టర్‌పాల్, ఆశ్రమాల నిర్వాహకులు నాగరాజు, కరణ్, సంధ్యమ్మ, లక్ష్మి, స్వచ్ఛంద సంఘాల సలహాదారుడు దయానంద్‌గాంధీ, కార్యనిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

» ఎత్తిపోతల పథకాలపై అంతులేని నిర్లక్ష్యం
» నత్తనడక కొన్ని.. నిరుపయోగంగా కొన్ని..
» జైపూర్ మండలంలో దయనీయ పరిస్థితులు..
» రైతులకు తప్పని ఎదురుచూపులు..



మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని పలు ఎత్తిపోతల పథకాల పరిస్థితి, 'ఎత్తవూ.. పోయవూ' అన్న చందంగా మారింది. సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం గోదావరి వెంట శివ్వారం, షెట్‌పల్లి, కిష్టాపూర్, మిట్టపల్లి, కాకునూరు శివారు ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టింది. కోట్లాది రూపాయలతో తలపెట్టిన ఈ పనులు నేటికీ కొనసాగుతుండగా, పూర్తయిన చోట కనీస నీటిని అందించలేకపోతున్నాయి. పలుచోట్ల ఇన్‌టేక్ వెల్‌ల వద్ద నీరు లేకపోగా, పాత యంత్రాలను బిగించడం వల్ల ఏనాడూ సామర్థ్యం మేర నీరు ఎత్తిపోయలేదని రైతులు ఆరోపిస్తున్నారు.

◆ జైపూర్

షెట్‌పల్లి శివారు గోదావరి తీరంలో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం

ఎత్తవూ.. పోయవూ!

» సాగుయోగ్య భూములున్నా..

జైపూర్ మండలంలో 23,295 ఎకరాల వ్యవసాయ భూములుండగా, ఇందులో 18,300 ఎకరాలు సాగుకు యోగ్యంగా ఉన్నట్లు రెవెన్యూ అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. కానీ సాగునీటి వసతి లేక ఆయా భూముల్లో అరకొర పంటలే సాగవుతున్నాయి. మండలం వెంట గోదావరి ఉండడంతో రైతుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరందించాలని సంకల్పించింది. ఇందులో భాగంగానే వివిధ ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయడంతో ఆయకట్టు రైతుల్లో హర్షం వ్యక్తమైంది. కానీ ప్రజాప్రతినిధుల పట్టింపులేమి, అధికారుల నిర్లక్ష్యంతో వారి ఆశలు అడియాశలే అయ్యాయి.

» ఇదీ పరిస్థితి..

❖ వివిధ గ్రామాల్లోని 2,300 ఎకరాలకు సాగు నీరందించే లక్ష్యంతో చేపట్టిన శివ్వారం ఎత్తిపోతల పథకం పనులు నత్తనడక సాగుతున్నాయి. శివ్వారం శివారు గోదావరి నది ఎల్‌మడుగు నుంచి నీటిని ఎత్తిపోయాలని సర్కారు భావించింది. ఇందులో భాగంగా 2010 సంవత్సరంలో రూ. 9 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించగా, నేటికీ పూర్తికాకపోవడంతో ఆయకట్టు రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు.

❖ 2007లో రూ. 8.61 కోట్ల అంచనా వ్యయంతో షెట్‌పల్లి శివారులో చేపట్టిన ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా మారింది. గోదావరిలో నిర్మించిన ఇన్‌టెక్ వెల్‌కు నీరందని దుస్థితి నెలకొన్నది. నిజానికి ఈ పథకం ద్వారా వెయ్యి ఎకరాలకు నీరందాల్సి ఉండగా, కనీసం 100 ఎకరాలకు సైతం నీరందడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. 140 హెచ్‌పీ సామర్థ్యం గల మూడు విద్యుత్ మోటార్లు, 500 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చి ఎంతో ఆర్భాటంగా ఎత్తిపోతలు ప్రారంభించినా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పథకం నీరుగారిపోయింది.

❖ 2009లో కిష్టాపూర్ శివారులో రూ. 33 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఎత్తిపోతల పథకం పనులు అర్ధంతరంగా ఆగిపోయాయి. దీని ద్వారా 3600 ఎకరాలకు సాగు నీరు అందించాలనేది లక్ష్యం కాగా, నేటికీ పనులు పూర్తికాకపోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎత్తిపోతలు	అంచనా వ్యయం	లక్ష్యం
శివ్వారం	రూ. 9 కోట్లు	2,300 ఎకరాలు
షెట్‌పల్లి	రూ. 8.61 కోట్లు	వెయ్యి ఎకరాలు
కిష్టాపూర్	రూ. 33 కోట్లు	3600 ఎకరాలు



గోదావరి తీర ప్రాంత రైతులు నది తీరంలో ఏర్పాటు చేసుకున్న బోర్లు

పాత యంత్రాలను బిగిస్తున్నారు..

-చల్ల విశ్వంభర్ రెడ్డి, సర్పంచ్ శివ్వారం



శివ్వారం ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా పనికిరాని పాత యంత్రాలను బిగిస్తున్నారు. ఈ పనులు ప్రారంభించి, ఆరు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు పూర్తి చేయకపోవడం బాధాకరం. పనులు చేపట్టిన కాంట్రాక్టరుపై ఒత్తిడి తెచ్చేందుకు సంబంధిత అధికారులను కలిసి ఎన్నోసార్లు ఫిర్యాదు చేశాం. చివరికి ఈ మధ్యే పనులను తిరిగి ప్రారంభించారు. పథకం కోసం ముందుగా కొనుగోలు చేసిన యంత్రాలు చెడిపోయాయి. వాటికే మరమ్మతులు చేస్తూ అమర్చుతున్నారు.

నిర్వహణ వైఫల్యం..

-జాగటి గోపాల్, ఎంపీటీసీ సభ్యులు



షెట్‌పల్లి ఎత్తిపోతల పథకంలో నిర్వాహణ వైఫల్యం కనిపిస్తున్నది. వెయ్యి ఎకరాలకు సాగు నీరు అందించాల్సి ఉండగా, కనీసం 100 ఎకరాలకు కూడా అందడం లేదు. ఈ పథకంలో రైతుల భాగస్వామ్యం కరువైంది. యంత్రాల పనితీరుపై సంబంధిత అధికారులు పట్టింపులేమితో వ్యవహరిస్తున్నారు. భారీ మోటర్లు అమర్చినప్పటికీ ఏ ఒక్కటీ సక్రమంగా పని చేయడం లేదు. దీంతో సాగు నీటి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తున్నది.

అక్రమాలకు రహ'దారి'!

» ఉద్యోగ, సిబ్బంది పనితీరుపై ఆరోపణలు
» రసీదులు చింపకుండానే రైట్ రైట్
» మార్కెటింగ్ శాఖ ఆదాయానికి గండి

సిర్పూర్(టి), జనవరి 1: కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని అంతరాష్ట్ర రహదారిపై ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెటింగ్ శాఖ చెక్ పోస్టులో పనిచేస్తున్న ఉద్యోగసిబ్బంది చేతివాటానికి పాల్పడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడిగినంత చేతిలో పెడితే చాలు, రసీదులు చింపకుండానే వాహనాలను అనుమతిస్తున్న తీరుతో మార్కెటింగ్‌శాఖ ఆదాయానికి భారీగా గండిపడుతున్నది.

● కీలకమైన చెక్‌పోస్టు..

జిల్లాలో కీలకమైన ఈ చెక్‌పోస్టు ద్వారా సిర్పూర్(టి), కౌటాల, బెజ్జూరు, చింతలమానెపల్లి మండలాలకు చెందిన పత్తితో పాటు ఇతరత్రా వ్యవసాయ ఉత్పత్తులను వ్యాపారులు, మహారాష్ట్రలోని చంద్రాపూర్, రాజూరాలోని మార్కెట్లకు తరలిస్తారు. సిర్పూర్(టి) చెక్ పోస్టు సిబ్బంది ప్రభుత్వ పరంగా సరుకు బరువును బట్టి ఒక్కో వాహనానికి రూ.700 నుంచి రూ.800 చొప్పున పన్ను వసూలు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం వాహన దారులకు రసీదులు చింపి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అవినీతికి అలవాటుపడ్డ ఇక్కడి ఉద్యోగుల్లో కొందరు, తాము అడిగినంత చేతిలో పెడితే చాలు, రసీదులు చింపకుండా దారి వదులుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో నిత్యం మార్కెటింగ్‌శాఖ ఆదాయానికి వేలల్లో గండిపడుతున్నది. చాలా మంది వ్యాపారులు, నెలవారీగా ఇక్కడి సిబ్బందికి మామూళ్లు ముట్టజెపుతున్నారనీ, వారి వాహనాలు రాగానేసిబ్బంది వదిలిపెడుతున్నారని తెలుస్తున్నది. చాలా రోజుల నుంచి ఈ వ్యవహారం కొనసాగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తున్నది.



సిర్పూర్(టి) చెక్ పోస్టు మీదుగా పత్తి లోడ్‌తో మహారాష్ట్రకు వెళ్తున్న బోలేరో వాహనం(ఫైల్)

● మా దృష్టికి వచ్చింది..

-రామకృష్ణ, వ్యవసాయమార్కెట్ కమిటీ కార్యదర్శి, కాగజ్‌నగర్

చెక్‌పోస్టులో కొందరు సిబ్బంది అవినీతికి పాల్పడ తున్నట్లు మా దృష్టికి వచ్చింది. విచారణ జరిపి, శాఖా పరమైన చర్యలు తీసుకుంటాం.

బ్రాహ్మణులకు భరోసా

» బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు
» విద్య, ఉపాధి రంగాల్లో చేయూతనిస్తున్న సర్కారు



బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా సర్కారు పలు కార్యక్రమాలను అమలుచేస్తున్నది. పేద, వెనుకబడిన బ్రాహ్మణులకు విద్య, ఉపాధి రంగాల్లో చేయూతనిస్తున్నది. తక్షణ అవసరాలు తీర్చేందుకు సంక్షేమ పథకాలు, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలుచేస్తున్నది.

◆ మంచిర్యాల అర్బన్

● చదువులకు అండగా..

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా పేద బ్రాహ్మణ విద్యార్థుల చదువులకు సర్కారు అండగా నిలుస్తున్నది. సరస్వతి విద్యాపరిషత్ పథకం కింద ప్రతిభావంతు లైన(90 శాతం ఆపైన సాధించిన) విద్యార్థులను ప్రోత్సహిస్తున్నది. పదోతరగతి విద్యార్థులకు రూ.7,500, పాలిటెక్నిక్, ఇంటర్ విద్యార్థులకు రూ.10వేలు, డిగ్రీ విద్యార్థులకు రూ.15వేలు, ఇతర వృత్తివిద్యా కోర్సులకు రూ. 35వేలు, పీజీ విద్యార్థులకు రూ. 20వేల నగదు అవార్డులను అందజేస్తున్నది. ఇందుకోసం విద్యార్థులు [illegible] కు వెళ్లి దరఖాస్తు ఫారం నింపి పంపాల్సి ఉంటుంది. దరఖాస్తుతో పాటు నివాస, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, మార్కుల జాబితాను జత చేయాల్సి ఉంటుంది.

-వివేకానంద విదేశీ విద్యాపథకం ద్వారా విదేశాల్లో విద్యను అభ్యసించాలనుకునే పేద బ్రాహ్మణులకు రూ. 10లక్షల నుంచి రూ. 20 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నది. కుటుంబ ఆదాయం రూ.6 లక్షలు, ఆలోపు ఉన్నవారు ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.

● ఆరోగ్యబీమా..

ఆరోగ్యశ్రీ వర్తించని బ్రాహ్మణులకు ఆరోగ్య బీమా పథకాన్ని అమలుచేస్తున్నది. ఇందులో భాగంగా రూ. 2 లక్షల వర కు బీమా సౌకర్యం కల్పిస్తున్నది. ఏడాదికి రూ.4 లక్షలలోపు ఆదాయం ఉన్న కుటుంబాలు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కొక్కరికి ఏడాదికి రూ.4వేల ప్రీమియం ఉంటుంది. ఇందులో బ్రాహ్మణసంక్షేమ పరిషత్ మూడోవంతు(రూ.3వేలు) చెల్లిస్తుంది. లబ్ధిదారు రూ.వెయ్యి చెల్లిస్తే సరిపోతుంది.

> **మంచిర్యాల జిల్లాలో సుమారు 3వేల వరకు బ్రాహ్మణ కుటుంబాలున్నాయి. 10వేల జనాభా ఉండగా, 900 మందికి పైగా పురోహితులు, 300కు పైగా ఆలయ ఉద్యోగులున్నారు. మిగిలినవారంతా చాలా దయనీయ పరిస్థితుల్లో జీవనం వెల్లదీస్తున్నారు.**

● రుణసాయం..

చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు పేద బ్రాహ్మణులు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం రుణాలు మంజూరుచేస్తుంది. పాడి, వ్యవసాయ పరిశ్రమలతోపాటు వ్యాపారాల నిర్వహణకూ ఇది వర్తిస్తుంది. చిన్నతరహా పరిశ్రమలకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల దాకా, మధ్యతరహా పరిశ్రమలకు రూ.2 కోట్ల నుంచి రూ.5 కోట్ల దాకా రుణాలు మంజూరవుతాయి.

● ఉద్యోగార్థులకు శిక్షణ..

వివిధ రాష్ట్ర, జాతీయస్థాయి ఉద్యోగ పోటీ పరీక్షల కోసం సిద్ధమయ్యే బ్రాహ్మణ అభ్యర్థులకు 'లక్ష్య' పథకం ద్వారా పోటీ పరీక్షలు శిక్షణ అందజేస్తున్నది. ఇంటర్, ఉన్నత విద్య కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలుచేస్తున్నది.

సద్వినియోగం చేసుకోవాలి..

-భాస్కర్‌రావు, బ్రాహ్మణ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు



బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా ప్రభుత్వం పేద బ్రాహ్మణుల సంక్షేమానికి కృషిచేయడం అభినందనీయం. వివిధ పథకాల ద్వారా విద్య, ఉపాధి అవకాశాలతో పాటు బీమా సౌకర్యం కల్పిస్తున్నది. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ విషయమై మార్గదర్శనం చేసేందుకు జిల్లాలోని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సదా అందుబాటులో ఉంటుంది. అర్హులు మంచిర్యాల జిల్లా బ్రాహ్మన సంక్షేమ పరిషత్ కార్యాలయంలో సంప్రదించవచ్చు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ వల్లే..

-బీ నారాయణరావు, బ్రాహ్మణ సంఘం సంయుక్త కార్యదర్శి



ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ వల్లే తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి కోసం వివిధ పథకాలను ప్రకటించింది. పేద బ్రాహ్మణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అర్హులకు మా సహాయ, సహకారాలు అందిస్తాం.

జనాభా సిద్ధాంతాలు - భారతదేశ జనాభా



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్ సెంటర్, గుంటూరు.

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి

జనాభాకు సంబంధించిన సిద్ధాంతాలపై చర్చ అతి పురాతనమైనది. ప్రాచీన తత్వవేత్తలైన కన్‌ఫ్యూషియస్, కౌటిల్యుడు, ప్లేటో, నవీన ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్, డేవిడ్ రికార్డో కూడా తమ రచనల్లో జనాభా గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో 'అధిక జనాభా రాజకీయ, ఆర్థిక, సైనిక శక్తికి నాంది' అని పేర్కొన్నారు. కన్‌ఫ్యూషియస్ మాత్రం జనాభా, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఉండాలని సూచించారు. అతడే మొట్టమొదటిసారి Optimum Population ప్రస్తావన తెచ్చారు. ప్లేటో కూడా జనాభా పెరుగుదలపై నియంత్రణ ఉండాలని తెలిపారు. జనాభా సిద్ధాంతానికి ఒక పరిపూర్ణత తెచ్చింది మాత్రం థామస్ రాబర్ట్ మాల్థస్. ఆయన 1798లో Principle of Population అనే వ్యాసంలో జనాభా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి రెట్టింపు అవుతుందని, తద్వారా ఆహార భద్రత విషయంలో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాల్థస్ ప్రకారం జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంటే, ఆహార సరఫరా మాత్రం అంకశ్రేణిలో పెరుగుతుందని తద్వారా తీవ్రమైన కరువుకాటకాలు సంభవించడం ద్వారా జనాభా తగ్గి తిరిగి జనాభాకి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. ఆయన తన వ్యాసంలో జనాభా నియంత్రణకు బ్రహ్మచర్యం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వంటి పద్ధతులను సూచించాడు. తరవాతికాలంలో ఆర్థికవేత్తలు మాల్థస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్ ప్రకారం ఆర్థిక సమ పంపిణీ జరగకపోవడం వల్ల కరువుకాటకాలు ఉద్భవిస్తాయని, అధిక జనాభా వల్ల కాదని పేర్కొన్నారు. అయితే జె.ఎస్.మిల్, కీన్స్‌లు మాత్రం మాల్థస్‌ను సమర్థించారు.

Demographic Transition Theory

ఈ పదాన్ని మొదటిసారిగా వారిన్ థామ్సన్, ఫ్రాంక్ నోట్‌స్టిన్ ప్రయోగించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశంలో జనాభా మొదటి దశలో జనన, మరణ రేటు అధికంగా ఉండి జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉంటుంది. రెండో దశలో జననరేటు పెరుగుతున్నప్పటికీ వైద్య రంగంలో వస్తున్న మార్పుల వల్ల మరణాల రేటు తగ్గుతుంది. దీంతో జనాభా విస్ఫోటనం జరుగుతుంది. మూడో దశలో అక్షరాస్యులైన జనాభా పెరుగుదల వల్ల



జనన రేటు కూడా తగ్గుతుంది. దీంతో జనాభా వృద్ధిరేటు ఒక సమతౌల్యం పొందుతుంది.

భారతదేశ జనాభా

జనాభపరంగా భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది 2016-17 అంచనాల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 132 కోట్లు. 2016 అంచనాల ప్రకారం భారతదేశంలో జననరేటు 19.3 కాగా, మరణరేటు 7.3, 2009 అంచనాల ప్రకారం ఆయుర్దాయం 68.89 సంవత్సరాలు, ఇందులో పురుషుల ఆయుర్దాయం సగటున 67.46 సంవత్సరాలు, మహిళల్లో 72.61 సంవత్సరాలు. 2016 అంచనాల ప్రకారం శిశు మరణరేటు ప్రతి వెయ్యి జననాల్లో 41 మరణాలుగా నమోదయ్యాయి. 2009 అంచనాల ప్రకారం 63.6% జనాభా 15-64 సంవత్సరాల మధ్య వయసున్నవారు. 1998లో భారత జనాభా 100 కోట్లకు చేరుకుంది. కొన్ని అంచనాల ప్రకారం 2022 నాటికి భారత్ జనాభాలో చైనాను మించవచ్చు. 2050 నాటికి భారతదేశ జనాభా 170 కోట్లకు చేరవచ్చు. 2020 నాటికి సగటు భారతీయుడి వయసు 29 సంవత్సరాలని అంచనా. అదే చైనాలో 37, జపాన్‌లో 48 సంవత్సరాలు.

భారతదేశ జన గణన

1871 నుంచి ప్రారంభించి 2011 మధ్య 15 సార్లు భారతదేశంలో జన గణన నిర్వహించారు. దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Registrar General and Census Commissioner నిర్వహిస్తుంది. ఇందుకోసం Census of India చట్టం చేశారు. 1921 సంవత్సరాన్ని భారతదేశ జనాభా లెక్కల్లో 'The year of great divide' అంటారు. ఆ సంవత్సరంలోనే మొదటిగా మరణాల రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు విస్ఫోటన స్థాయికి చేరుకుంది. 1961-81 మధ్య భారతదేశ జనాభా వృద్ధి రేటు అత్యధికంగా సంవత్సరానికి 2.2%గా నమోదయింది. 2011 జన గణనలో మొదటిసారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జన గణనకు సుమారుగా రూ.2200 కోట్లు ఖర్చు అయింది. 1931 తరవాత మొదటిసారి 2011 జనగణనలో కుల ప్రస్తావన చోటు చేసుకుంది. 2011 గణనలో మొదటిసారి హిజ్రాలను కూడా గణించారు. భారత్ లో 68.84% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో, మిగిలినవారు పట్టణాల్లో నివసిస్తున్నారు. మతపరమైన గణాంకాన్ని పరిశీలిస్తే హిందువులు 79.80%, ముస్లింలు 14.23%, క్రైస్తవులు 2.30% ఉన్నారు. 2011లోనే మొదటిసారి ఏ మతం కాదు అనే ఒకకొత్త అంశాన్ని చేర్చారు.

- భారతదేశ అక్షరాస్యత - 74.04%
- పురుషుల అక్షరాస్యత శాతం - 82.14%
- మహిళల అక్షరాస్యత శాతం - 65.46%
- అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ
- అక్షరాస్యతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్
- అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం - ఉత్తరప్రదేశ్
- అత్యల్ప జనాభా కలిగిన రాష్ట్రం - సిక్కిం
- భారతదేశ జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటర్‌కు - 382 మంది.
- జనసాంద్రతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్(చదరపు కిలోమీటర్‌కు 1102 మంది)
- జనసాంద్రతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్ (చదరపు కి.మీటర్‌కు 17 మంది)
- లింగ నిష్పత్తి - ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ(ప్రతి 1000 మంది పురుషులకు 1084 మంది స్త్రీలు), చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - హర్యాన(ప్రతి 1000 మంది పురుషులకు 879 మంది స్త్రీలు)

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

టిఆర్‌టి - 2017

పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్

ఈశ్వరీభాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

కమిటీ ముఖ్య సిఫారసులు

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌళిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ధృడంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్‌సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

కమిటీ ముఖ్య సిఫారసులు

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..

1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)

సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

- 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.
- ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యాయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

- ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.
- ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది ధృడంగా ఉండకూడదు.
- ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్లు మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

- వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషన్ సర్వేలను చేపట్టాలి.
- మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలలో డబుల్ షిఫ్ట్‌లను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.
- 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి
- +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి
- ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగవకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.



తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

Jitu Rai is associated with which sports?

General Awareness

1. The 105th Indian Science Congress (18-22 March 2018) will be held in…
1) Jammu 2) Mumbai 3) Mysore
4) Tirupati 5) Imphal

2. The 78th session of Indian History Congress (28-30 December 2017) was held in…
1) S.V.University, Tirupati
2) Osmania University, Hyderabad
3) Jadavpur University, Kolkata
4) Anna University, Chennai
5) None of the above

3. Who has won the World Rapid Chess Championship-2017 by defeating Russia's Vladimir Fedoseev in Riyadh, Saudi Arabia on December 28, 2017?
1) Magnus Carlsen
2) Vladimir Kramnik
3) Fabiano Caruana
4) Viswanathan Anand
5) None of the above

4. Who is the new President of Liberia?
1) Ellen Johnson Sirleaf
2) George Weah
3) Emmerson Mnangagwa
4) Muhammadu Buhari
5) Jacob Zuma

5. Who is the Deputy Chief Minister of Gujarat?
1) Manish Sisodia
2) Nirmal Kumar Singh
3) Sushil Kumar Modi
4) Keshav Prasad Maurya
5) Nitinbhai Patel

6. Name the founder and executive chairman of the world Economic Forum (WEF)?
1) Antonio Guterres
2) Jim Yong Kim
3) Christine Lagarde
4) Roberto Azevedo
5) Klaus Schwab

7. Which of the following state got the maximum compensation to make up for revenue loss on account of Goods and Service Tax (GST) implementation?
1) Andhra Pradesh 2) Telangana
3) Karnataka 4) Tamil Nadu 5) Kerala

8. Real Madrid player Cristiano Ronaldo has bagged the Globe Soccer's Best Player for the second year in a row. He hails from which country?
1) Switzerland 2) Argentina 3) Brazil
4) Portugal 5) Germany

9. Who has been named PETA's Person of the Year by animal rights organization People for Ethical Treatment of Animals?
1) Priyanka Chopra
2) Deepika Padukone
3) Anushka Sharma
4) Parineeti Chopra
5) None of the above

10. 25th National Children's Science Congress (27-31 December 2017) was held in…
1) Ahmedabad, Gujarat
2) Mumbai, Maharashtra
3) Jaipur, Rajasthan
4) Bhopal, Madhya Pradesh
5) None of the above

11. Who is the next Secretary General of Amnesty International and will succeed Salil Shetty, who currently serves as Secretary General since 2010?
1) Kumi Naidoo (South Africa)
2) Takehiko Nakao (Japan)
3) Jin Liqun (china)
4) K.V.Kamath (India)
5) None of the above

12. Who is the new President of the Indian Council of Cultural Relations (ICCR)?
1) Vinay Sahasrabuddhe
2) Banwarilal Purohit 3) Vajubhai Vala
4) P. Sathasivam 5) C.Vidyasagar Rao

13. Jitu Rai is associated with which sports?
1) Badminton 2) Hockey 3) Cricket
4) Tennis 5) None of the above

14. Which of the following countries is NOT a member countries of BIMSTEC?
1) India 2) Nepal 3) China
4) Myanmar 5) Bhutan

15. Who was appointed as Joint Secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
1) Bibek Debroy 2) Rajiv Kumar
3) N.K.Singh 4) Sumita Misra
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS



16. Which of the following country is the biggest producer, as well as the largest consumer and importer of pulses?
1) China 2) India 3) Brazil
4) Russia 5) None of the above

17. Who is Jai Ram Thakur?
1) The Chief Minister of Gujarat
2) The Chief Minister of Jharkhand
3) The Chief Minister of Haryana
4) The Chief Minister of Assam
5) The Chief Minister of Himachal Pradesh

18. Who is the author book "Age of Anger: A History of the Present"?
1) Salman Rushdie 2) Arundhati Roy
3) Vikram Seth 4) Pankaj Mishra
5) None of the above

19. Which of the following is NOT one of the official languages of United Nations?
1) English 2) Chinese 3) Hindi
4) French 5) Russian

20. In OPEC, E stands for…
1) Economic 2) Energy 3) Exporting
4) Essential 5) None of the above

21. Which country uses "Baht" as its currency?
1) Japan 2) Thailand 3) South Korea
4) Malaysia 5) None of the above

22. Which of the following is related to Chess?
1) ATP Rankings 2) FIFA Rankings
3) ICC Rankings 4) FIDE Rankings
5) None of the above

23. Who is Thomas Bach?
1) The President of ICC
2) The President of FIFA
3) The President of IOC
4) The President of FIH
5) The President of FIDE

24. Find the incorrect pair?
(International Organization and Head Quarters)
1) UNICEF : New York
2) UNESCO : Paris
3) UNCTAD : Geneva
4) UNEP : Nairobi
5) UNIDO : Brussels

25. The World Inequality Report 2018 published by
1) World Economic Forum
2) International Monetary Fund
3) World Bank Group
4) World Inequality Lab
5) None of the above

26. Who is the new Director General of Police of Andhra Pradesh?
1) J.V.Ramudu
2) N.Sambasiva Rao
3) Dr M.Malakondaiah
4) R.P.Thakur 5) None of the above

27. Keoladeo National Park is located in which state?
1) Gujarat 2) Rajasthan
3) Madhya Pradesh 4) Karnataka
5) None of these

28. Find the incorrect one?
1) National Doctors Day : July 1
2) National Teachers Day : September 5
3) National Engineers Day : September 15
4) National Farmers Day : December 23
5) National Voters Day : January 26

29. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000
4) 2001 5) None of these

30. Audrey Azoulay (France) is the Director General of …
1) United Nations Development Programme (UNDP)
2) United Nations Environment Programme (UNEP)
3) United Nations Childrens' Fund (UNICEF)
4) United Nations Industrial Development Organization (UNIDO)
5) United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO)

31. National Dairy Research Institute (NDRI) is located in which state?
1) Uttar Pradesh 2) Gujarat
3) Haryana 4) Madhya Pradesh
5) None of these

32. Which of the following is not a capital city of a country?
1) Buenos Aires 2) Rio de Janeiro
3) Santiago 4) Caracas 5) Havana

33. The world's tallest and longest glass bridge has opened in which country?
1) Russia 2) China 3) Japan
4) Brazil 5) None of the above

34. The National Association of Software and Services Companies (NASSCOM) is a trade association of Indian Information Technology(IT) and Business Process Outsourcing (BPO) industry. The Headquarters of NASSCOM is in…
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

35. Which of the following is NOT an Indian Private Sector Bank?
1) Yes Bank 2) Bandhan Bank
3) IDFC Bank
4) DBS Bank
5) DCB Bank



A.Ravi Prakash Reddy
Senior Faculty

36. Which state became the first state in the country to offer free power to farmers 24 hours a day?
1) Andhra Pradesh
2) Tamil Nadu
3) Kerala
4) Karnataka 5) Telangana

37. Which of the following organization published the 'Crime in India 2016' report?
1) Central Bureau of Investigation (CBI)
2) Central Industrial Security Force (CISF)
3) National Crime Records Bureau (NCRB)
4) National Investigation Agency (NIA)
5) None of the above

38. Jayant Rikhye is the CEO of…
1) HSBC India
2) Citigroup India
3) Standard Chartered India
4) BNP Paribas India
5) None of the above

39. The current member countries of World Trade Organization (WTO)?
1) 193 2) 189 3) 168 4) 164
5) None of these

40. Winter Olympic Games 2018 will be held in
1) Vancouver, Canada
2) Sochi, Russia
3) Pyeongchang, South Koprea
4) Tokyo, Japan
5) None of the above

Answers

1) 5	9) 3	17) 5	25) 4	33) 2
2) 3	10) 1	18) 4	26) 3	34) 1
3) 4	11) 1	19) 3	27) 2	35) 4
4) 2	12) 1	20) 3	28) 5	36) 5
5) 5	13) 5	21) 2	29) 1	37) 3
6) 5	14) 3	22) 4	30) 5	38) 1
7) 3	15) 4	23) 3	31) 3	39) 4
8) 4	16) 2	24) 5	32) 2	40) 3

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650
జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్పచర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

తేట తెలుగు

కనికరం = దయ
జిత్తు = మాయ
అర్కుడు = సూర్యుడు
మదం = గర్వం

పదవృత్తం

పదాల ఆధారంగా వృత్తాన్ని తెలుగులో పూరించండి

1.మురళి
2. నివాసం
3. అప్పు
4. క్షామం
5. తటాకం
6. భారం

వు

పద్యం

తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్వీజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినురవేమ

భావం: ఎదుటివారిలో తప్పులు వెతికేవారు కోకొల్లలు. కానీ వారు తమ తప్పును మాత్రం గ్రహించలేరు.

చుక్కలు కలపండి





అది అంతు చిక్కని రహస్యం. ఆ బావిలో నుంచి నీరు ఊటలా వస్తూనే ఉంటుంది. ఆ నీటిని కొలిస్తే సెకనుకు 640 లీటర్ల నీరు ఉబికి వస్తున్నట్లుగా తేలింది. జాకబ్స్ వెల్‌గా పిలిచే ఈ బావి టెక్సాస్‌లో ఉంది.

ఆ బావి... ఓ రహస్యం

ఆ బావి ఉండేది నాలుగు మీటర్ల వ్యాసార్ధమే. అయితే ఏం? అందులో నుంచి నిమిషానికి కొన్ని వేల గ్యాలన్ల నీరు బయటకు వస్తూనే ఉంటుంది. ఇందులో నీరు స్వచ్ఛంగా, చల్లగా ఉంటుంది. థ్రిల్‌ను కోరుకునే వారు ఇక్కడికి వచ్చి డైవింగ్ చేస్తుంటారు. సూర్యకిరణాలు పడుతున్నప్పుడు బావిలో నీరు స్వచ్ఛంగా మెరిసిపోతూ ఉంటుంది. ఈ బావిని 1850లో గుర్తించారు. ఇప్పుడిది ప్రముఖ పర్యాటక ప్రదేశంగా పేరొందింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇక్కడ ఈత కొట్టడానికి వస్తుంటారు.



గుహల్లో మర్మం

బావి లోతెంత? నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఈ రహస్యాలను చేధించాలని కొంత మంది గజ ఈతగాళ్లు(డైవర్లు) ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నంలో వాళ్ల ప్రాణాలు కోల్పోయారు. రహస్యం మాత్రం వీడలేదు. ఇప్పటి వరకు ఆ రహస్యం చేధించే క్రమంలో ఎనిమిది మంది డైవర్లు చనిపోయారు. కొంత మంది డైవర్లు ఈ బావి అడుగు భాగంలో నాలుగు గుహలున్నట్లు గుర్తించారు. మూడు గుహల్లోకి డైవర్లు వెళ్లి రాగలిగారు. నాలుగో గుహ మాత్రం చాలా ఇరుకుగా ఉన్నట్లు గుర్తించారు. సున్నపురాళ్లతో ఈ గుహ చాలా అందంగా ఉంటుందట. అందుకే ఈ ఛాంబర్‌ను 'వర్జిన్ కేవ్'గా పిలుస్తున్నారు. ఈ బావిలో దూకితే ఏదో స్ప్రింగ్ నెట్టినట్టుగా పైకి నెట్టబడుతారట. బావిలో దూకినా రెండు అడుగులకు మించి లోపలకు వెళ్లలేరట. నీటి ఒత్తిడి అలా ఉంటుందట.



నీళ్లు ఆగిపోయాయి!

జాకబ్స్ వెల్‌లో నుంచి నీటి ప్రవాహం ఒకసారి ఆగిపోయిందట. మొదటిసారి 2000 సంవత్సరంలో నీళ్లు రావడం నిలిచిపోయిందట. దీన్ని వేకప్ కాల్‌గా పర్యావరణ వేత్తలు అభివర్ణించారు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించకపోతే నీటి కొరత ఏర్పడుతుందనే దానికి ఇది సూచనగా భావించారు. మళ్లీ 2008లో ఒకసారి వాటర్ ఫ్లో ఆగిపోయింది. జాకబ్స్ వెల్ వంటి సున్నితమైన పర్యావరణ హితమైన ప్రదేశాలను భావితరాల కోసం సంరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. sent ▶ ....
2. stew ▶ ....
3. seat ▶ ....
4. ster ▶ ....
5. tvse ▶ ....

సామెతలు

అత్తమీద కోపం దుత్తమీద చూపినట్లు!

విత్తు ఒకటేస్తే చెట్టు ఒకటి మొలుస్తుందా!

దారి కనుక్కోండి




చెప్పగలరా?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటి మూడు అక్షరాలు కలిపితే కళ అని అర్థం, అలా 2,1,3- ఎలుక, 5,3,1,2- నక్షత్రం, 5,4,6- కూర్చోండి అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తిమంతులే అవుతారు.

- స్వామి వివేకానంద



పొడుపు కథలు

తోకలేని పిట్ట తొంభై ఆమడలు తిరిగింది.


ఇల్లంతా తిరిగి మూలన కూర్చుంటుంది. ఏమిటది?

నోరు తిరుగుతోందా?

Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.



కింది బొమ్మల్లోని ఐదు తేడాలను గుర్తించండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. nest 2. west 3. east 4. rest 5. vest
పదవృత్తం : 1.వేణువు 2. నెలవు 3. అరువు 4. కరవు 5. చెరువు 6. బరువు
చెప్పగలరా? : ARTIST
పొడుపు కథలు : ఉత్తరం, చీపురు

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

PRASADS 10.00,3.30,8.40,11.15
PVR 10.40,5.25,8.10,10.50
PVR బంజారాహిల్స్ - 1.50,10.50
PVR పంజాగుట్ట - 11.00,7.40,10.30
PVR 10.15,1.35,4.25,8.00,10.50
INOX ఎ/సి - 2.00,5.20,10.30
INOX కాచిగూడ - 1.15,7.20
Cinemax AMEERPET 11.15,8.00,10.40
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ - 1.30,7.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis ఎ/సి - 11.10,4.50,10.30
Cinépolis 10.30,1.20,3.40,7.15
Cine Planet - 10.40,1.50,4.50,7.40,10.30
MIRAJ ఎ/సి - 10.45,4.15,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00
ASIAN CINE SQUARE 10.45,1.50,4.50,7.40,10.40
11.30,2.45,6.30,9.45
ASIAN MULTIPLEX - 11.00,1.50,4.50,7.40
ASIAN అత్తాపూర్ - 1.50,7.45,10.40
ASIAN RADHIKA కాప్రా - 1.50,4.45,7.45
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 9.00
Cinetown మియాపూర్ - 2.30,6.00,9.15
TIVOLI సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
MULTIPLEX 11.00,1.45,7.45,10.00
ASIAN SHAH SHAHENSHAH చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN 10.45,1.50,4.35,7.40,10.20
GEETHA ASIAN 10.50,1.45,4.40,7.30,10.20
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్ ఘాట్ 12.00,3.00,7.00,10.00
సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్
మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ
తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్
సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి
శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్
పూర్ణిమ - రాయ్‌చూర్
శరణుభస్వేశ్వర - సింధనూర్
శరణుబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS

SUPER DUPER HIT...
నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30
PVR FROUM MALL ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 11.00 AM
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00
ASIAN CINE SQUARE సినీస్క్వేర్ మల్టీప్లెక్స్ - ఉప్పల్ 10.30 AM

వెంకటరామ 70 ఎ/సి - వరంగల్
సుందర్ మ్యాక్స్ 70 ఎ/సి - ఖమ్మం
శివ 70 ఎంఎం ఎ/సి - కరీంనగర్
తిరుమల (విఆర్‌డిఆర్) - సూర్యాపేట
శకుంతల 70 ఎంఎం ఎ/సి - కోదాడ

SBK FILM CORPORATION 9550819036 / 9866177475

షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

ఉట్నూర్, జనవరి 1 : ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని సాలేవాడ పంచాయతీలోని మధురసాకేర గ్రామంలో కసావత్ లాల్‌సింగ్ ఇంట్లో షార్ట్ సర్క్యూట్‌తో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో పది క్వింటాళ్ల పత్తి దగ్ధమైంది. గ్రామానికి చెందిన రైతు కసావత్ లాల్‌సింగ్ తనకు పండిన పత్తి పంటను వంద క్వింటాళ్ల వరకు ఇంట్లోనే నిల్వ చేయాగా పెను ప్రమాదం తప్పింది.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

ఆదిలాబాద్‌క్రైం, జనవరి 1: ఆదిలాబాద్ జిల్లా మావల మండల పరిధి లోని బట్టి సావర్గాం రైల్వే ట్రక్ వద్ద సోమవారం ఆదిలాబాద్ పట్టణానికి చెందిన అజవ్‌కర్ ముందప్ప (50) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే ఎస్సై భోజన్న వివరాల ప్రకారం.. ముందప్ప కొన్ని రోజుల క్రితం షూగర్, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో జీవితం మీద విరక్తితో ఆత్మహత్య చేసుకున్నాడు.

'కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

నిర్మల్‌టౌన్ , జనవరి 1 : గల్ఫ్ వలస కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ గల్ఫ్ వర్కర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు పోతుగంటి సాయేందర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో గల్ఫ్ బాధిత కుటుంబ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 2014 సార్వతిక ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ పార్టీ తన ఎలక్షన్ మెనిఫేస్టో పేజీ నెంబర్ 22లో ప్రవాసుల సంక్షేమం పేరిట ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.రాష్ట్ర బడ్జెట్‌లో ప్రతియేటా రూ. 100 కోట్లు గల్ఫ్ ప్రవాసుల సం క్షేమం కోసం కేటాయించడంతో పాటు గల్ఫ్ లో మృతి చెందిన వలస కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా రూ. 5లక్షల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని, గల్ఫ్ వలస కార్మికుల పేర్లను రేషన్ జాబితా నుంచి తొలగించవద్దని, ఆరోగ్య శ్రీ పథకాన్ని, ఆరోగ్య భీమా తదితర పథకాలను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

ఆసరా పింఛన్లకు ఇంటర్నెట్ బ్రేక్

ఆదిలాబాద్ జిల్లాలో 18 మండలాల్లో నిలిచిన పింఛన్ల పంపిణీ

ఆదిలాబాద్‌క్రైం, జనవరి 1: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆస రా పింఛన్లకు బ్రేక్ పడిందిన. ఆదిలాబాద్ జిల్లాలోని 18 మండలాల్లో తపాల కార్యాలయాల ద్వారానే అధికారులు పంపిణీ చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా ల్లో ఆదివాసీ, లంబాడాల మధ్య నెలకొన్న వర్గావి భేదాల కారణంగా జిల్లా వ్యాప్తంగా ఇంటర్నెట్ సే వలు నిలిచిపోవడంతో జిల్లాలోని ఉప తపాల కా ర్యాలయాలు, బ్రాంచ్ పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేసే ఆసరా, వికలాంగుల, గీత కార్మికుల, వితంతువుల, బీడీ కార్మికుల పించన్లు నిలిచిపోయాయి. దీంతో పింఛన్ దారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ఈ నెల 22న తపాల కార్యాలయాలకు పి ంఛన్ డబ్బులు జమ అయినట్లు తెలిసింది. ఇంటర్నెట్ సేలు లేక పోవడంతో బ్రాంచ్ పోస్టుమాస్టర్లు పంపిణీ చేయడం లేదు. ఆదిలా బాద్ జిల్లా పరి ధిలోని ఆదిలాబాద్, తాంసి, తలమడుగు, బేల, ఉ ట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, జైనథ్, గుడిహత్నూ ర్; ఇచ్చోడ, బోథ్, బజార్‌హత్నూర్, నేరడిగొండ మండలాలకు సంబంధించిన పింఛన్లు నేటి వరకు పంపిణీ కాలేదు. ప్రతీ రోజు తము తపాల కా ర్యాలయాల చుట్టూ తిరగల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ల పంపిణీకి గడువు ఈ నెల 31 విధించడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. కొందరు 3 నెలలుగా పింఛన్ తీసుకో కుంటే ఆగి పోతాయేమో ఆందోళనలో ఉన్నారు. మరికొందరు పింఛన్ పై ఆధారపడే వారు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. డబ్బులతో తమ అవసరానికి ఖర్చు చే సుకుంటున్నామన్నారు. ఏది ఏమైనా పింఛన్ చెల్లింపు గడువు 31తో ముగు స్తున్నందున గడువు పెంచి పింఛన్ చెల్లించాలని పలువురు కోరుతున్నారు.


తపాల కార్యాలయానికి పింఛన్ కోసం వచ్చి తిరిగి వెళ్తున్న లబ్ధిదారులు

పింఛన్ డబ్బులు త్వరగా ఇవ్వాలి..



- మణికొండ్ల సాయమ్మ , నేరడిగొండ

గత వారం రోజులుగా తపా ల కార్యాలయాని కి పింఛన్ల కోసం వస్తున్నాం. కానీ ఇంటర్నె ట్ నిలిచిపోవడంతో పింఛన్లను అధికారులు పంపిణీ చేయడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి పింఛన్లు ఇప్పించాలి.

పింఛనే జీవనాధారం..



గంగారాం (తేజాపూర్, నేరడిగొండ)

పింఛన్ కోసం బుద్దికొండ నుంచి రోజు నేరడిగొండ తపా ల కార్యాలయానికి వస్తున్నానని ప్రతీ నెల 20వ తేదీ లోగా చె ల్లించే వారు. కానీ ఇప్పటి వ రకు చెల్లించలేదు. ప్రతీ నెల పింఛన్ తోనే జీవనాన్ని కొనసాగుతోంది. ఖ ర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

పలువురికి గాయాలు

సారంగాపూర్ , జనవరి 1 : నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి రో డ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వంజర్ గ్రామానికి చెందిన మర్రి చరణ్ (15) మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యా. పోలీసు లు తెలిపిన వివరాల ప్రకారం.. వంజర్ గ్రా మానికి చెందిన మర్రి చరణ్, సుంకరి చందు, బొడ్డు లక్ష్మణ్‌లు ఏపీ 1ఏఏ 6445 నంబర్ బైక్‌పై ముగ్గురు కలిసి బీరవెల్లికి గ్రామానికి ప నులపై వెళ్లి తిరిగి వస్తుండగా బీరవెల్లి గ్రామానికి చెందిన భోజన్నను ఢీ కొట్టడంతో బైక్‌పై ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సం ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చరణ్ తలకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌కు తీసుకువెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

● బాసర మండలంలో..

బాసర, జనవరి 1: నిర్మల్ జిల్లా బాసర మండలం బిద్రెల్లి గ్రామం వ ద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. బిద్రెల్లి గ్రామానికి చెందిన కల్పేష్(29) అనే యువకుడు పొలం పనులు ముగించుకుని ఇంటికి నడుచుకుంటూ వస్తుండగా గుర్తుతెలియని వా హనం ఢీకొనడంతో తీవ్ర గాయాలపాలై అక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బాసర ఎస్ఐ మహేష్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నప్పటికీ అప్పటికే కల్పేష్ మృతిచెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


మృతి చెందిన చరణ్

అదుపు తప్పి చెట్టును ఢీకొన్న కారు

మంటలు చెలరేగి కారు దగ్ధం ▸▸ ఐదుగురికి గాయాలు

ఖానాపూర్ , జనవరి 01 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ శివారులోని సాయిబాబా ఆలయ సమీపంలోని మాలమలుపు వద్ద కారు అదుపు తప్పి చె ట్టును ఢీ కొనడంతో ఐదుగురికి గాయాలయ్యాయి. ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ నుంచి శబరిమలకు వెళ్లేందుకు మూడు వాహనాల్లో అయ్యప్ప దీక్ష పరులు 18 మంది బయల్దేరారు. ఏపీ 10 హెచ్ 5830 అను నంబర్ గల వెగనార్ కారు ఖానాపూర్ శివారులోని సాయిబా బా మందిర స మీపంలోని మూల మలుపు వద్ద అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో కారు ఇంజన్ నుంచి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. స్థానికులు గుర్తించి 108 ద్వారా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వా రిలో నిర్మల్‌కు చెందిన గజేంధర్ , నరేందర్, రవి కుమార్, మద్దిపడగకు చె ందిన శ్రీకాంత్, సంజీవ్ ఉన్నారు. సంఘటన స్థలాన్ని ఖానాపూర్ సీఐ అ శోక్, ఎస్ఐ వినయ్ కుమార్‌లు పరిశీలించారు.

అవీ ఇవీ..



కడెం ప్రాజెక్టు వద్ద సందడి చేస్తున్న పర్యాటకులు

కడెం ప్రాజెక్టు వద్ద పర్యాటకుల తాకిడి

కడెం, జనవరి 1: నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు వద్ద సోమవారం పర్యాటకుల సందడి నెలకొంది. నూతన సంవత్సరం రోజున ప్రభుత్వ సెలవు దినం కావడంతో జిల్లాలోని పలు పట్టణాల నుంచే కాకుండా పక్క జిల్లాల నుంచి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన టూరిజం బోటులో విహరించి కడెం అందాలను అస్వాదించారు. అనంతరం హరిత రిసార్టులో సేదతీరారు.

ఆదివాసీల జోలికొస్తే ఊరుకోం

- జోగురామన్న మాటలను వెనక్కి తీసుకోవాలని మహిళా సంఘాల రాస్తారోకో

ఇచ్చోడ, జనవరి 1: ఆదివాసీ హక్కుల కోసం శాంతియుతంగా పోరాటం చేస్తుంటే అటవీ శాఖ మంత్రి జోగు రామన్న ఆదివాసీల ఉద్యమం వెనుక మావోయిస్టులు ఉన్నారని వ్యాఖ్యానించడం ఏమాత్రం సరైంది కాదని ఆదివాసీ మహిళ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసీ మహిళ సంఘాల నాయకులు మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా లంబాడీలు ఎస్టీలు కాదని, 40ఏళ్లుగా ఆదివాసీలకు దక్కాల్సిన సంక్షేమ, విద్య, ఉపాధి రంగాల్లో లంబాడీలే దొడ్డిదారిన వచ్చి దోచుకున్నారన్నారు. ఎస్టీ జాబిత నుంచి తొలగించే వరకు ఆదివాసీల ఉద్యమం న్యాయమైందని ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్న మంత్రి జోగు రామన్న ఆదివాసీ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహిళ సంఘాలు దుర్పతిబాయి, నైతం లక్ష్మీ, పద్మ, విజయ, లక్ష్మీ, తదితరులున్నారు.

7న చాకలి పోరు గర్జన

ముథోల్, జనవరి 1 : ఈనెల 7న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో చాకలి పోరు గర్జన జరగనున్నట్లు రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుంకెట పోశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. రజక సంఘం రాష్ట్ర నాయకురాలు ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ కొత్తకొండ శ్రీలక్ష్మీ, కో కన్వీనర్ సుంకెట పెశెట్టి పాదయాత్ర ముగింపు సందర్భంగా ఈ పోరుగర్జన నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ దోబీ మహాసంఘ్ జాతీయ అధ్యక్షుడు శ్యామ్ రజక్ ముఖ్య అతిథిగా వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో రజకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కందుల కొనుగోళ్లకు సర్వం సన్నద్ధం

» ఆదిలాబాద్ జిల్లాలో 19వేల హెక్టార్లలో సాగు విస్తీర్ణం » ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.5,450 » ఈనెల 7 లేదా 8న కొనుగోళ్లు ప్రారంభించనున్న మార్క్‌ఫెడ్

ఆదిలాబాద్ జిల్లాలో ప్రధానంగా సాగయ్యే పత్తి, సోయా పంటలతో పాటు కంది పంట కూడా అధికంగానే సాగవుతోంది. జిల్లా సాధారణ సాగు విస్తీర్ణం 30వేల 500 హెక్టార్లు కాగా గతేడు 71వేల 890 హెక్టార్లలో పంట సాగైంది. ఈ సారి వాతావరణం అనుకూలించడంతో అంతర్‌పంటగానే కాకుండా విడిగా జిల్లా వ్యాప్తంగా 19వేల 125 హెక్టార్లలో పంట సాగు చేశారు. ఏపుగా పెరిగిన పంట పై పూత దశలో పచ్చ పురుగు ఉధృతి కనిపించినప్పటికి పంట దిగుబడులు ఆశాజనకంగానే ఉన్నాయి. ఎకరాన 10క్వింటాళ్ల నుంచి 16క్వింటాళ్ల వరకు దిగుబడులు రావడంతో రైతులు హార్షం వ్యక్తం చేస్తున్నారు.కాని వరుసగా మద్ధతు ధర లేక పోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ యేడు క్వింటాళు కందులకు ప్రభుత్వం రూ.5450ల మద్దతు ధరగా ప్రకటించింది.అయితే కనీసం క్వింటాలుకు రూ.8వేల నుంచి 10వేల వరకు మద్ధతు ధర ఉంటేనే గిట్టుబాటు అవుతుందని రైతులు చెబుతున్నారు. కొనుగోళు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

● అధికారుల ముందస్తు చర్యలు

గతేడు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. గత రెండు రోజుల క్రితం మార్క్‌ఫెడ్, మార్కెటింగ్ శాఖ అధికారులతో కలెక్టర్ డి.దివ్య సమావేశమై రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత యేడు ప్రస్తుతం ఉన్న జిల్లా వ్యాప్తంగా 80వేల క్వింటాళ్ల కందులను కొనుగోలు చేయగా ఈ యేడు పంట సాగు విస్తీర్ణం తగ్గిన నేపథ్యంలో 50వేల క్వింటాళ్ల కందులను కొనుగోలు చేసేందుకు అధికారులు లక్ష్యం పెట్టుకున్నారు. ఇప్పటికే జిల్లాలోని జైనథ్, ఆదిలాబాద్, బోథ్, ఇచ్చోడ, గుడిహత్నూర్; ఇంద్రవెల్లి మండలాలకు కొనుగోలు కేంద్రాలను మంజూరు చేశారు. ఈనెల 7 లేదా 8న జిల్లావ్యాప్తంగా కొనుగోళ్లను ప్రారంభించనున్నారు.



ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో కందులు (ఫైల్)

● ఇవి తప్పని సరి!!

కందులను అమ్మే సమయంలో రైతులు కొన్ని గుర్తింపు నకల్ జీరాక్స్ పత్రాలను మార్కెట్ అధికారులకు తప్పని సరిగా సమర్పించాల్సి ఉంటుంది. ముఖ్యంగా రైతు ఆధార్‌కార్డు జీరాక్స్, సంబంధిత వీఆర్వో జారీ చేసి ధ్రువీకరణ పత్రం, పట్టాపాస్ పుస్తకం జిరాక్స్ కాపీ, బ్యాంకు అకౌంట్ బుక్ లేదా ఎలక్షన్ గుర్తింపు కార్డు, ఏదైనా గుర్తింపు కార్డుతో సాగు చేసిన భూమి వివరాలను తప్పని సరిగా తెలుపాల్సి ఉంటుంది. దీంతో మధ్య దళారులను గుర్తించే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. బయట మార్కెట్లో ప్రస్తుతం కందుల ధర రూ.4500 నుంచి రూ.5వేల వరకు ఉండడంతో ఈ సారి మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలకే రైతులు కందులను అధికంగా తీసుకొచ్చే అవకాశం కనబడుతుంది.

- ఆదిలాబాద్, జనవరి 1(ఆంధ్రజ్యోతి)

● కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

- గౌరినాగేశ్వర్, మార్క్‌ఫెడ్ అధికారి

జిల్లాలో ఈ నెల 7 లేదా 8 తేదీలలో కందులను కొనుగోలు చేసేందుకు మార్కెట్లో అన్ని విధాల ఏర్పాట్లు చేశాం. ఆదిలాబాద్, బోథ్, ఇచ్చోడ, జైనథ్ మండలాల్లో సైతం అన్ని సిద్ధం చేశామని తెలిపారు. రైతులు ఆధార్‌కార్డు, పట్టాపాస్‌బుక్, అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్, వీఆర్వోతో ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాలి.

● గిట్టుబాటు ధర కల్పించాలి : గూడ రాజేందర్ రెడ్డి, రైతు, తర్నం(కె), నేరడిగొండ మండలం


రాష్ట్ర ప్రభుత్వం పత్తికి ప్రత్యామ్నాయంగా పప్పు దినుసుల పంటలు సాగు చేయమని ఆర్భాటాలు చేసి పండించిన పంటకు గిట్టుబాటు దర కల్పించడంతో చేతులెత్తేసింది. అంతేకాకుండా గత సంవత్సరం రూ.8వేల నుంచి 10వేల రూపాయలున్న కంది ధర ప్రస్తుతం మార్కెట్‌లో రూ.4 నుంచి రూ.5వేలు పలుకుతోంది.. ఇలాగైతే రైతులకు ప్రభుత్వం చేసిందేమి లేదు. వెంటనే కంది పంటకు మద్ధతు ధర రూ.10 వేలు కల్పించాలి. లేకుంటే రైతుల ఉసురు మానక తప్పదు.



పంటలకు పుష్కలంగా కరెంటు

» బోరు ఆధారిత సాగుకు మహర్దశ
» రైతు జీవితాల్లో వెలుగుల దివ్వెలు
» తీరనున్న సాగునీటి సమస్య
» సంస్కరణ దిశగా అక్రమాలకు శాశ్వత చెక్
» ఎరువుల కొనుగోలుకు ఆధార్ లింక్

నిర్మల్ కల్చరల్, జనవరి 1: సమైఖ్యాంధ్ర పాలనలో నిర్లక్ష్యానికి గురైన రైతాంగానికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో స మస్యలు ఒక్కొక్కటి దూరమవుతున్నాయి. ప్రత్యేక తె లంగాణ రాష్ట్రంగా ఏర్పాటై మూడు సంవత్సరాలు పూర్తి కావస్తుండగా ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు ల్లో మనోధైర్యం నింపుతూ రైతు రాజ్యానికి కృషి చేస్తున్నారు. రైతులకు తెలంగాణ ప్ర భుత్వం నూతన సంవత్సరం కానుకగా జ నవరి 1వ తేదీ నుంచి వ్యవసాయానికి 24 గంటల పాటు నిరంతర ఉచిత విద్యుత్ స రఫరా చేస్తున్నట్లు ప్రకటించడంతో రైతు ల్లో ఉత్సాహన్నిస్తుంది. రాష్ట్రంలో 31 జిల్లా లు ఉండడంతో వ్యవసాయ అధికారులు, వి ద్యుత్ శాఖ అధికారులు సమన్వయంగా కార్యాచరణ రూపొందిస్తే రైతుల జీవితాల్లో వెలుగులు విరజిమ్ముతానయంతో సందేహం లేదు.



400 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్

● ముమ్మరంగా సబ్ స్టేషన్ల నిర్మాణాలు

నిర్మల్ జిల్లాలో రైతులకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంలో భాగంగా ఉన్న విద్యుత్ ఉప కేంద్రాల సామర్థ్యం పెంచడంతో పాటు కొత్త కేంద్రాల నిర్మాణాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నాణ్యమైన విద్యుత్ అందించడం కోసం గాను మంజూరైన 400కేవీ విద్యుత్ ఉప కేంద్రాలు వరంగా మారనున్నాయి. ఒక వైపు సిబ్బంది కొరతకు అదిగమిస్తూ మరోవైపు మెరుగైన సేవలు అందించే దిశగా ఎన్‌పీడీసీఎల్ అధికారులు కృషి చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలో గృహ అవసరాలకు సంబంధించినవి 1,76,237 కనెక్షన్‌లు ఉండగా, వ్యవసాయ కనెక్షన్‌లు 51,873 ఉన్నాయి. అంటే వ్యవసాయంపై సగం జనాభా ఆధార పడినట్లు స్పష్టమవుతోంది. జిల్లాలో అక్కాపూర్‌లో 220/132కేవీ, అక్కాపూర్, ఖానాపూర్, కుంటాల, బూరుగుపల్లి, భైంసా, ముథోల్‌లో 132/33కేవీ సబ్ స్టేషన్‌లున్నాయి. ఇవి కాకుండా మరో 68 33/11కేవీ ఉప కేంద్రాలున్నాయి. వెల్మల్ బొప్పారంలో 400కేవీ విద్యుత్ ఉపకేంద్రం పూర్తి అయ్యే దశక చేరుకుంటోంది. ఇక సారంగాపూర్ మండలానికి 132/33కేవీ ఉప కేంద్రం మంజూరైంది. కొత్తగా ఆలూర్, వంజర్‌తో పాటు పార్‌పల్లి, దివ్మదుర్తి, తరోడా, బెల్లాల్‌లలో ఉప కేంద్రాలు మంజూరయ్యాయి.

● భూ ప్రక్షాళన పూర్తయితేనే పెట్టు బడి ..

ప్రభుత్వం భూముల క్రమబద్దీకరణలో భాగంగా చేస్తున్న ప్రక్షాళన పూర్తయితే రైతులకు ఎకరాకు 8వేలు రెండు దఫాలుగా పంట పెట్టుబడి అందించనుంది. దీంతో రైతులకు అర్థిక భారం తగ్గి వ్యవసాయాభివృద్దిపై దృష్టి సారించనున్నారు. ఈ ప్రక్రియ డిసెంబర్ 31 వరకు విధించిన ప్రభుత్వం మరికొన్ని నెలలు పొడగించితే నెలలో రైతుల భూముల లెక్కా పక్కాగా తేచ్చి పంట పెట్టుబడి మంజూరు చేయనుంది.

● ఆధార్ లింకుతో ఎరువల అక్రమాలకు చెక్

ప్రభుత్వం రైతులు నష్టపోకుండా ఉండే విధంగా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా అక్రమ ఎరువుల అమ్మకాల నిరోధించేందుకు నడుంబిగిస్తోంది. బ్యాంకు ఖాతాలు, ఇతర లావాదేవీలకు ఆధార్ లింక్ చేస్తున్న విధంగానే ప్రభుత్వం ఎరువుల విక్రయానికి ఆధార్ అనుసందానం చేయనున్నారు. ఈ చర్యతో మార్కెట్‌లో రైతులకు నాణ్యమైన సక్రమమై ఎరువులు అందనున్నాయి. డీలర్‌కు ప్రత్యేకంగా పిఓఎస్ పరికరాలు అందించనున్నాయి. ఇది కూడా జనవరి 1వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో ఎరువుల సరఫరాలో మోసానికి తావుండదు. నిర్మల్ జిల్లాలో 1.43 లక్షల ఎకరాల విస్తీర్ణంలో 1.25 లక్షల మంది రైతులున్నారు. పిఓఎస్ యంత్రాల ద్వారా ఎరువులు విక్రయిస్తున్నందున ఎలాంటి అక్రమాలు తలెత్తే అవకాశాలు లేవు. అయితే ఎరువుల డీలర్లకు జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి ఆధార్ ఉంటేనే ఎరువులు విక్రయించాలని సూచిస్తున్నారు. అంటే ఎరువులు కొనుగోలు చేసే రైతులకు ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి. ఈ విధానంతో రైతులకు సబ్సీడి కూడా వర్తిస్తుంది.

● ప్రభుత్వ ప్రకటనతో ఎంతో మేలు

తెలంగాణ ప్రభుత్వం జనవరి 1నుంచి వ్యవసాయానికి 24గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయనున్నట్లు ప్రకటించడంతో రైతులకు మేలు కలుగుతోంది. ఆటో స్టార్టర్లను తొలగించి నీటిని పొదుపుగా వాడుకునే అవసరం ఉంది. తద్వారా అటు ప్రభుత్వానికి ఇటు రైతులకు ప్రయోజనం ఉంటుంది. ఎరువుల అక్రమాలు తొలగించేందుకు ఆధార్‌ను అనుసంధానం చేయడం హర్షనీయం. అసలైన రైతులకు ప్రయోజనంతో పాటు ఎరువులు పక్కదారి పట్టకుండా ఉంటాయి.

● నాణ్యమైన విద్యుత్‌కు ఆటోస్టార్టర్లను తొలగించాలి

- ఉత్తమ్ ఝాడే, విద్యుత్ శాఖ ఎస్ఈ

రైతులు 24గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను పొందాలంటే వారు వ్యవసాయానికి వినియోగించే ఆటోస్టార్టర్లను తొలగించాలి. ప్రభుత్వ ఆదేశం మేరకు రైతులకు 24 గంటల పాటు విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు సిద్ధంగా ఉంటాం.



బాసరలో భక్తుల సందడి

బాసర, జనవరి 1: బాసర సరస్వతీ అమ్మవారి ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సర తొలిరోజును పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. విద్యార్థులు సైతం ఎక్కువ సంఖ్యలో సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్నారు. నిర్మల్ జిల్లా జాయింట్ కలెక్టర్ శివలింగయ్య కుటుంబసభ్యులతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో నిత్యం చేపట్టే చండీహోమంలో ఆయన పాల్గొన్నారు.



ఆలయ ప్రవేశ ద్వారంలో భక్తుల రద్దీ

ఘనంగా పెర్సాపేన్ ఉత్సవాలు

సిర్పూర్(యూ), జనవరి 1: మండల కేంద్రంలో సిర్పూర్‌కార్ ఆత్రం వంశీయుల పెర్సాపేన్ ఉత్సవాలను ఆదివాసీలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు నాలుగైదు రోజుల పాటు సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. సోమవారం ఆత్రం వంశీయులు తమ కులదైవమైన పెర్సాపేన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాతో పాటు మహారాష్ట్ర నుంచి ఆత్రం వంశీయులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కటోడ ఆత్రం బొజ్జిరావు, రాజ శ్రీరావు, బలవంతరావు పటేల్, ఆత్రం మహదు పటేల్ తదితరులు పాల్గొన్నారు.



ఊరేగింపు నిర్వహిస్తున్న ఆత్రం వంశీయులు